# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం, 06 అక్టోబర్ 2024 సంపుటి: 17 సంచిక: 149 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## కిసాన్‌సమ్మాన్ నిధుల విడుదల

- 9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ
- మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ
- మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ
- మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

ముంబై,అక్టోబర్6(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన

మిగతా 12లో..



## నేత్రపర్వంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం**

తిరుమల,అక్టోబర్5(ప్రజాజ్యోతి): శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మలయప్పస్వామి వారికి స్నపన తిరుమంజనం నేత్రపర్వంగా సాగింది. కార్యక్రమంలో శ్రీవిల్లి పుత్తూరు నుంచి

మిగతా 12లో..

# హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం

## ప్రజలు కాంగ్రెస్‌వైపే మొగ్గు

- పీపుల్స్‌పోల్స్, ఎగ్జిట్‌పోల్ సర్వే వెల్లడి
- కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ
- నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికే మెజార్టీ
- ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు
- దాదాపు 61శాతం పోలింగ్ నమోదు
- 90స్థానాల్లో 1,031 మంది పోటీ



న్యూఢిల్లీ,అక్టోబర్5(ప్రజాజ్యోతి): హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేలు ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్- 55, బీజేపీ- 26, ఐఎన్ఎల్డీ 2-3, జేజేపీ 0-1, ఇండిపెండెంట్లు 3-5 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే 46 సీట్లు కైవసం చేసుకోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ప్రకటించింది. తన ప్రత్యర్థి బీజేపీపై 7 నుంచి 8 శాతం

మిగతా 2లో..

## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా?!

**ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

న్యూఢిల్లీ,అక్టోబర్5(ప్రజాజ్యోతి): రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని,



మిగతా 12లో..

# మూసీ బాధితులకు పూర్తిఅండ

## వారిని అన్నివిధాలుగా ఆదుకుంటాం

- రాజకీయ పబ్బంగడుపుకునే వారిని నమ్మొద్దు
- రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే.. 2లక్షలు చెల్లిస్తాం
- పేదలకోసం చర్చించడానికి సిద్ధంగాఉన్నాం
- కాకా జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి







హైదరాబాద్,అక్టోబర్6(ప్రజాజ్యోతి): మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్లోఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రభుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన

మిగతా 2లో..

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

### ఎడాపెడా అప్పులతో కుటుంబాలు దివాళా

- ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న అప్పులు
- నిజామాబాద్ ఘటన తాజా ఉదాహరణ
- కొంప ముంచిన ఆన్‌లైన్ బెట్టింగ్
- కుటుంబం మొత్తం ఆత్మహత్య



నిజామాబాద్,అక్టోబర్6(ప్రజాజ్యోతి): ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఇదో వ్యసనంగా మారింది. ముఖ్యంగా యువత దీని ఉచ్చులో పడుతోంది. విచ్చలవిడిగా సెల్ ఫోన్ వాడకంతో అందులో యాప్‌లత ద్వారా ఎంతోమంది మోసపోయి, ఇల్లుగుల్ల చేసుకుంటున్నారు. సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇలా తమతో పాటు కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. ఇలాంటి వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగ్‌కు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండడం లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరికి ఆస్తులు అమ్మినా సరిపోనంతగా అప్పులు పేరుకుపోయి.. చివరికి కుటుంబం

మిగతా 2లో..

# రక్తమోడిన మావోల కంచుకోట..

## దంతెవాడ ఎన్ కౌంటర్లో 31మంది మృతి

- అధికారికంగా వెల్లడించిన పోలీసు అధికారులు
- మృతుల్లో ఇద్దరు మోస్ట్ వాంటెడ్ మావోలు
- నీలి అలియాస్ ఉర్మిళ, కమలేషులుగా గుర్తింపు
- మృతుల్లో 13 మంది మహిళా మావోయిస్టులు
- ఇప్పటి వరకు 16 మందిని గుర్తించిన పోలీసులు
- వారిపై రూ.కోటి 30లక్షల రివార్డు
- వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజీ సుందర్రాజ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,అక్టోబర్ 05, ప్రజా జ్యోతి

ఛత్తీస్ ఘడ్ దండకారణ్యంలోని అబూస్మడ్ అడవి ప్రాంతంలో ఓర్చా మరియు బర్సూర్ పోలీసు పరిధిలోని గోవెల్నెందూర్, పులతులి అటవీ ప్రాంతంలో మా వోయిస్టు దక్షణ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు ఈస్ట్ బస్తర్ కమిటీ సభ్యురాలు నీతి ఉర్మిళ నేతృత్వంలో ఇంద్రావతి ఏరియా పీఎల్జీఏ 6వ బెటాలియన్ మావోయిస్టు సభ్యులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న ఇంటెలిజెన్సీ సమాచారంతో నారాయణ పూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ, ఎస్టీఎఫ్ బలగాలు మావోయిస్టులే లక్ష్యంగా కూంబింగ్ చేపట్టాయి. శుక్రవారం మధ్యాహ్నం



మిగతా 12లో..

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్,అక్టోబర్5(ప్రజాజ్యోతి): హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు

మిగతా 12లో..

## చెరువు కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

- నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- మాదాపూర్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు

హైదరాబాద్,అక్టోబర్5(ప్రజాజ్యోతి): అక్కినేని నాగార్జున పై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. తమ్మిడికుంట చెరువు కబ్జాచేసి ఎకన్వెన్షన్ నిర్మించారని పోలీసులకు ఫిర్యాదు అందింది.

మిగతా 12లో..

# రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

## పరువునష్టం దావావేసి కోర్టుకు ఈడుస్తాం

- రైతులను మోసంచేసి ఆగం పట్టించారు
- మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు
- కందుకూరు రైతుధర్నాలో బిఆర్ఎస్ నేత కేటీఆర్
- రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు
- బ్లీచింగ్ పౌడర్ కొనడానికి డబ్బుల్లేని పరిస్థితులు
- ఎక్స్‌వేదికగా కేటీఆర్ విమర్శలు



రంగారెడ్డి,అక్టోబర్5(ప్రజాజ్యోతి): దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను.

మిగతా 12లో..

# సంపాదకీయం

## కంపుకొడుతున్న మూసీ రాజకీయాలు !

తెలంగాణలో మూసీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మురికి కంపు కొట్టిస్తున్నాయి. చివరకు జుగుపస కలిగిస్తున్నాయి. పరస్పర విమర్శలు, బజార్ భాష వాడడం గతంలో ఎప్పుడూ లేనంతగా వినిపిస్తోంది. రాజకీయనాయకులు దిగజారి పోయారు. ముఖ్యంగా కొండా సురేఖ వ్యాఖ్యలతో చిత్రపరిశ్రమ ఎన్నడూ లేనంతంగా ఆక్రందన చెందింది. అలాగే కెటిఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు గమనిస్తే రాజకీయాలు ఎంతగా దిగజారి పోయాయో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే మూసీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులు విపక్షాలకు అస్త్రంగా మారింది. మూస ఈప్రాజెక్టును విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిగతా ప్రాధాన్యాలను వదిలేసి కేవలం మూసీ, హైడ్రాలనే ప్రధానంగా ఎంచుకున్నది. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం, ధరలపై చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్యను తీర్చం వంటి అనేకానేక సమస్యలు వేధిస్తున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ మంత్రులు కూడా తలాతోక లేకుండా మాట్లాడేస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టుపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. బాధితులకు అండగా బిఆర్‌ఎస్, బిజెపి నేతలు నిలిచారు. వారికి మద్దతుగా పోరాడుతున్నారు. బాధితులు కూడా మూసీని వదిలి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలకు గురవుతూనే ఉంది. ఈ ప్రాజెక్టును చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణమామే. కానీ ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక ఉండాలి. ఈ క్రమంలో అధికార, విపక్షాల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. విమర్శలు హద్దులు దాటుతున్నాయి. ఈ సమస్య తీవ్రం కాకముందే తాత్కాలికంగా మూసీ ప్రాజెక్టును పక్కన పెట్టి చర్చించాలని పలువురు మేధావులు సైతం సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాటి కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అప్పులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు బాగా బయటకు వచ్చాయి. వీటిపైనే దృష్టి పటెట్ఇ ఉంటే బాగుండేది. ఈ రెండు విషయాలు ప్రభుత్వ ప్రాధాన్యం నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఇప్పుడంతా మూసీ ప్రాజెక్ట్‌పై రాజకీయం నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్‌ఎస్,బిజెపిలకు ఆయుధాలు అందిస్తున్నారని అన్నారు. మూసీతో విపక్షాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. సిఎం రేవంత్ కూడా ఏమాత్రం దూకుడు తగ్గించుకోవడానికి సిద్దంగా లేరు. హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై ఇప్పుడు సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్‌ను, బిఆర్‌ఎస్ నేతలను ఇరికిస్తారని ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేఈ లేదని తేలపోయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిఎం రేవంత రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకపోతే కాంగ్రెస్ రుణమాఫీ కూడా ఎదురుదిరుగుతోంది. కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ప్రభుత్వం అంటోంది. అయితే జరగలేదని విపక్షం అంటోంది. ఈ వజషయంలో విపక్షబీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చినట్లైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామిలిచ్చిందని వాటిని అమలు చేయడం లేదని బిజెపి, బిఆర్‌ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో కొంత ప్రజా వ్యతిరేకత మొదలైందని చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని , కానీ రేవంత్ విషయంలో అది జరగడం లేదని అంటున్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరి స్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్‌ఎస్‌కు అందివచ్చిన అవకాశంలా మారాయి. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్‌ది కూల్చివేతల ప్రభుత్వం అంటూ కెటిఆర్ విమర్శలు గుప్పిస్తు న్నారు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో కేసులు వెన్నాడుతున్నాయి. మరోవైపు మూసీ కూల్చివేతలు, సర్వే నిర్వాసితుల్లో దడ పుట్టిస్తున్నది. తహసీల్దార్ల బృందం మూసీ పరీవాహక ప్రాంతాల్లో సంచరిస్తూ నిర్వాసితులను ఒప్పించే యత్నం చేస్తున్నది. ఆ బృందాలను చూస్తేనే అక్కడి జనం వణికిపోతున్నారు. విడదసీ.. తరలించు అన్నట్టుగా ఒక్కో బృందం కొన్ని కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని వారిని ఖాళీ చేయించే చర్యలకు పాల్పడుతున్నది. తమంతట తాము ఖాళీ చేస్తే రూ.25 వేల పారితోషకం ఇస్తామంటూ ఆశ చూపిస్తున్నారు. కానీ చాలామంది తమ గూడును వదలడానికి అంగీకరించడంలేదు. కొంతమంది పెద్ద దిక్కులేని వాళ్లు భయంగానే అంగీకరించినట్టు చెప్తున్నారు. చాలామంది డబ్బులు పెట్టి జాగాలు కొనుక్కొని ఇండ్లు కట్టుకున్నారు. మూసీ బాధితులు మొత్తంగా రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నది. విపక్షాలు తోడు కావడంతో ఇప్పుడు పరిస్థితి చేజారి పోయే ప్రమాదం ఏర్పడింది. మూసీ సుందరీకరణను ఎవ్వరూ తప్పు పట్టడం లేదు. హైదరాబాద్ అభివృద్ధికి మూసీ సుందరీకరణ కూడా తోడవ్వాలి. అయితే అది విమర్శలకు దారితీయకుండా ప్రశంతంగా సాగితే అందరికీ మంచిది. అలాగే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా ముమ్మరంగా సాగాలి. దెబ్బతిన్న రోడ్లు బాగు చేయడంలో ముందుకు రావడం లేదు. ఈ విషయంలో తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం



మొదటిపేజీ తరువాయి..

ఓట్ల ఆధిక్యత ప్రదర్శించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి 45 శాతం, బీజేపీకి 38 శాతం, ఐఎన్‌ఎల్డీ-బీఎస్పీ కూటమికి 5.2 శాతం, ఆప్ పార్టీకి 1 శాతం, జేజేపీకి 1 శాతం లోపు, ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. సీఎం ఎవరైతే బాగుంటుందన్న అంశంపైనా ప్రజలు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. సీఎల్పీ లీడర్ భూపీందర్ సింగ్ హూడాకు 39 శాతం, సిట్టింగ్ సీఎం నయాబ్ సింగ్ సైనీకి 28 శాతం, కాంగ్రెస్ ఎంపీ కుమారీ సెల్జాకు 10 శాతం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు 6 శాతం మంది ఈ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలని మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయని సర్వే నివేదికలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు ప్రభావితం చేశాయని అంచనా వేసింది. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ తెలిపింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. వీటికి తోడు.. నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది. ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే హర్యానా ప్రజలు పట్టం గట్టినట్లు చెబుతున్నాయి. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. హర్యానాలో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్ దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయి-. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు కీలకపాత్ర పోషించాయి. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని -పీపుల్స్ పల్స్ వెల్లడించింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి-. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది. హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది.

అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్‌లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపిందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషణ్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ లేదా కూటమికి మెజారిటీ రాదని, అయితే జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశాలున్నాయని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్‌లో అధికారానికి 46 సీట్లు గెలుచుకోవాల్సి ఉండగా, ఏ రాజకీయ పార్టీ మెజారిటీ మార్క్‌ను చేరుకోలేదని 'పీపుల్స్ పల్స్' అంచనా వేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 33 నుంచి 35 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలవనుందని, బీజేపీకి 23 నుంచి 27 సీట్లతో రెండో పెద్ద పార్టీగా అవతరించనుందని పేర్కొంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 13-15 సీట్లు, పీడీపీ 7-11 సీట్లు, ఇతరులు 4-5 సీట్లు గెలుచు కుంటారని అంచనా వేసింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు వచ్చేశాయ్.. పదేళ్ల తరువాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ విజయ సాధిస్తుందనే అంచనాలను ప్రకటించేశాయ్.. ప్రజలు ఏ పార్టీకి జై కొట్టారు.. ఏ పార్టీ అత్యధిక సీట్లు సాధించనుంది.. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.. వంటి పూర్తి వివరాలను ఎగ్జిట్ పోల్ రిజల్ట్ రిపోర్ట్‌లో పీపుల్స్ పల్స్ సర్వే ప్రకటించేసింది. ఈ సంస్థ జమ్మూ కశ్మీర్, హర్యానాలో సర్వే నిర్వహించింది. హర్యానాలో కాంగ్రెస్‌దే గెలుపు అని అంచనా వేసింది. అలాగే జమ్మూ కశ్మీర్‌లోనూ నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమిదే హవా అని తేల్చింది. జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తరువాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ముగిసిన ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి. పీపుల్స్ పల్స్ సర్వే అంచనాల ప్రకారం.. జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 46 స్థానాలు పొందే అవకాశాలు లేవు. అయితే కలిసి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పార్టీలకు వచ్చే సీట్లతో ఆ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమి 46-50 స్థానాలు, బీజేపీ 23-27 స్థానాలు, జేకేపీడీపీ 7-11 స్థానాలు, ఏఐపీ 0-1, ఇతరులు 4-5 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్‌ఎస్ 33-35, కాంగ్రెస్ 13-15 స్థానాలు గెలవవచ్చు అని అభిప్రాయపడింది. జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి.

జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలిబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి, ఏఐపీ అధినేత లోక్‌సభ సభ్యులు రషీద్‌కు చెరో 8 శాతం మద్దతు సర్వేలో కనిపించింది. కాంగ్రెస్-జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్-జేకేఎన్సి కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుందని విశ్వసించారు. జమ్మూకాశ్మీర్‌లో జేకేఎన్సీ పార్టీకి 30-35 సీట్లు వస్తాయి. కాంగ్రెస్ పార్టీకి 15 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇక పీడీపీకి కాంగ్రెస్ కన్నా ఎక్కువ శాతం ఓట్లు వచ్చి.. సీట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. త ఎన్నికల్లో పీడీపీ-బీజేపీ కలిసి జమ్మూ కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసింది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. ఆర్టికల్ 370 ఎత్తివేయడంపై కశ్మీర్ వాసులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. దీనికి తోడు నిరుద్యోగ సమస్య, మౌలిక వసతుల లేమి, అధిక ధరలు, రాష్ట్ర హోదా లేకుండా న్యాయం జరగదని అక్కడి ప్రజలు విశ్వసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌కు అనేక హామీలు ఇచ్చింది. రాష్ట్ర హోదా కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ, ఆ హామీని ఆలస్యం చేసింది. దీంతో బీజేపీపై అక్కడి ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు.

దైనిక్ భాస్కర్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, బీజేపీ 20 నుంచి 25 సీట్లు, కాంగ్రెస్-ఎన్‌సీ కూటమి 35 నుంచి 40 సీట్లు, పీడీపీ 4 నుంచి 7 సీట్లు, ఇతరులు 12 నుంచి 16 సీట్లు గెలుచుకుంటారు. కాగా, జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల అనంతరం బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా శనివారంనాడు స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లో తమకు వచ్చే ఓట్లు బీజేపీకి వ్యతిరేకంగా వచ్చే ఓట్లని చెప్పారు. ముస్లింలను పెట్టిన కష్టాలు, దుకాణాలు, ఇళ్లు, మసీదులు, పాఠశాలలపై బుల్డోజర్ చర్యలకు పాల్పడిన బీజేపీతో చేతులు కలుపుతామని అనుకుంటున్నారా? అని ఫరూక్ అబ్దుల్లా ప్రశ్నించారు. బీజేపీకి జమ్మూకశ్మీర్ ప్రజలు ఓటు వేశారని తాను అనుకోవడం లేదన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని బీజేపీ అనుకుంటే వాళ్లు ఊహా ప్రపంచడంలో విహరిస్తున్నట్టేనని అన్నారు.




# మూసీ బాధితులకు పూర్తిఅండ

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమిని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని




విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్‌ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకటస్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్‌ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్‌ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్‌ఎస్(టీఆర్‌ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా?!

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతు న్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ పక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

## యూట్యూబర్ హర్షసాయి కేసు మరో మలుపు

### పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ

హైదరాబాద్,అక్టోబర్5(ప్రజాజ్యోతి): యూట్యూబర్ హర్షసాయి కేసు మరో మలుపు తిరిగింది. అతడిపై నార్సింగ్ పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. యూట్యూబర్ హర్షసాయి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైంది. తనపై అత్యాచారం చేశాడని, నగ్నచిత్రాలు సేకరించి బ్లాక్‌మెయిల్ చేశాడని ఓ సినీ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న హర్షసాయి కోసం పోలీసులు గాలిస్తున్నారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైన సంగతి తెలిసిందే. తనపై అత్యాచారం చేశాడని, నగ్న వీడియోలు, ఫొటోలు చూపించి బ్లాక్ మెయిల్ చేస్తునన్నాడంటూ ఓ సినీ నటి నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె హర్షసాయి తండ్రి రాధాకృష్ణపైనా ఫిర్యాదు చేసిన విషయం విదితమే. మరోవైపు తనపై అత్యాచారం కేసు నమోదైన దగ్గర నుంచి చిక్కడు దొరకడు తరహాలో యూట్యూబర్ హర్షసాయి పోలీసులతో దాగుడు మూతలు ఆడుతున్నాడు. అత్యాచారం కేసు నమోదయినప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లాడు. అతని జాడ కోసం నార్సింగి పోలీసులు స్పెషల్ టీమ్స్‌ను రంగంలోకి దిగారు. హర్షసాయి విదేశాలకు పారిపోయే అవకాశం వుందని బాధితురాలు పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. ఇక హర్షసాయి బాధితుల నుంచి కూడా కంప్లయింట్స్ వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హర్షసాయి హెల్పింగ్ టీమ్ పేరిట తనను మోసం చేశాడంటూ ఓ బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

మొదటిపేజీ తరువాయి..

ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగిపోయాయి. తాజాగా నిజామాబాద్ ఘటనే ఇందుకు నిదర్శనం. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సురేశ్, హేమలత దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి హరీశ్ అనే ఒక్కగానొక్క కుమారుడు ఉన్నాడు. అతణ్ని మంచిగా చదివించి ప్రయోజకుడిని చేయాలని తల్లిదండ్రులు భావించారు. అందుకు అనుగుణంగానే హరీశ్‌ను చదివించేందుకు రాత్రింబవళ్లు వ్యవసాయం చేస్తూ కష్టపడుతున్నారు. అయితే కుమారుడు మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లాడు. ఎప్పుడూ ఫోన్ చూసుకుంటూ ఉండేవాడు. ఎంత మందలించినా వినిపించుకునేవాడు కాదు. దీంతో చేసేదేమీ లేక చెప్పడం మానేశారు. అయితే అలా చేయడమే కుటుంబం మొత్తం ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందని ఆ రోజు వారు ఊహించి ఉండరు. ఎప్పుడూ ఫోన్ చూస్తుండే హరీశ్ సులభంగా డబ్బులు సంపాదిద్దామని అనుకున్నాడు. పైగా ఎప్పుడూ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు సోషల్ మీడియాలో కనిపిస్తుండడంతో వాటికి బాగా ఆకర్షితుడయ్యాడు. అనుకున్నదే తడవుగా బెట్టింగులు పెట్టడం మొదలుపెట్టాడు. అదే క్రమంలో దానికి బానిసగా మారిపోయాడు. దాన్ని ఆడకుండా ఉండలేకపోయాడు. అలా వందలు, వేలు, లక్షల్లో పెట్టి అప్పుల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కుమారుడు హరీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంత మేర అప్పు చేశావని ప్రశ్నించగా రూ.30లక్షలు అంటూ షాక్ ఇచ్చాడు. దీంతో వారు గుండెలు పగిలేలా రోదించారు. అంత అప్పు ఎలా తీర్చాలంటూ తీవ్ర కలత చెందారు. అప్పులు తీర్చేందుకు ఉన్న కాస్త పొలాన్ని అమ్మేశారు. అయినా అవి తీరలేదు. వాటిని తీర్చే మార్గమూ వారికి కనిపించలేదు. మరోవైపు అప్పులు ఇచ్చిన వారి నుంచి వేధింపులు పెరిగిపోయాయి. దీంతో చేసేదేమీ లేక అందరూ కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ముగ్గురూ కలిసి ఇంట్లోనే ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. రోజూ తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఆ దంపతులు.. కుమారుడు చేసిన పనికి ప్రాణాలు తీసుకున్నారని కన్నీటిపర్యంతం అయ్యారు. ఇలాంటి కుమారుడు ఎవరికీ ఉండొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతీయువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈజీ మనీ కోసం పాకులాడవద్దని, ముఖ్యంగా ఆన్ లైన్ బెట్టింగుల జోలికి మాత్రం వెళ్లవద్దంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.



## 17వరకు డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడగింపు

### ఒకటి, మూడు, ఐదు సెమిస్టర్లకు అవకాశం

బెల్లంపల్లి, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 17వ తేదీలోగా 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించాలని




ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కళాశాల పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ ఎం.ఎ.తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 17వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న మరియు విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాల్లో, పని వేళల్లో సంప్రదించాలని కోరారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 14వ తేదీన కళాశాల పునః ప్రారంభం అవుతుందని తెలిపారు. పరీక్ష ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలు ఈ నెల 14వ తేదీ నుంచి కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కళాశాల పరీక్షల నిర్వహణ అధికారిని .రేష్మ. ఎం.ఎ. సూచించారు.

## తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు

బెల్లంపల్లి, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):
బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్ లో మాల మహానాడు బెల్లంపల్లి పట్టణ





కమిటీ అధ్వర్యంలో కాకా వెంకట స్వామి చిత్ర పటానికి పూల మాలవేసి, కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్,జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల గోపి,రాష్ట్ర నాయకులు సబ్బాని రాజనర్సు, బెల్లంపల్లి పట్టణ గౌరవ అధ్యక్షుడు సుంకిత సమ్మయ్య, భూపెల్లి రాజేశ్వర్, పొట్ట శేఖర్, పాముల రాజలింగు, పట్టణ ఉపాధ్యక్షుడు దుంద్ర రవి, భూపెల్లి శ్రీధర్, పట్టణ కార్యదర్శి పట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

నార్నూర్ అక్టోబర్ (ప్రజాజ్యోతి): నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి . కళాశాల విద్యార్థినిలు ఉదయాన్నే



రకరకాల పూలు తీసుకొచ్చి, బతుకమ్మని పేర్చి పూజలు చేశారు. అనంతరం తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టే విధంగా విద్యార్థులు నృత్యం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కేశవులు మాట్లాడుతూ–" బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానంలో నూతన ఉత్తేజం కలుగజేసే పండుగ ఇది ప్రకృతితో అనుసంధానపరిచే పండుగ అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతిక విలువలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కార్యక్రమం నిర్వాహకులు లింగంపల్లి సుజాత, దోమకొండ సుజాత, కే వెంకటరమణ, ఉదయ్ కుమార్, చెదల నరేష్, సిహెచ్ పుష్ప, హెచ్ జలంధర్, బోధ నేతల సిబ్బంది:– పి గజానంద్, ఆడే కృష్ణవేణి, సిహెచ్ రుక్మిణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

నార్నూర్ అక్టోబర్ (ప్రజాజ్యోతి):
నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి . కళాశాల విద్యార్థినిలు ఉదయాన్నే రకరకాల పూలు తీసుకొచ్చి, బతుకమ్మని పేర్చి పూజలు చేశారు. అనంతరం తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టే విధంగా విద్యార్థులు నృత్యం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కేశవులు మాట్లాడుతూ–" బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానంలో నూతన ఉత్తేజం కలుగజేసే పండుగ ఇది ప్రకృతితో అనుసంధానపరిచే పండుగ అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతిక విలువలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కార్యక్రమం నిర్వాహకులు లింగంపల్లి సుజాత, దోమకొండ సుజాత, కే వెంకటరమణ, ఉదయ్ కుమార్, చెదల నరేష్, సిహెచ్ పుష్ప, హెచ్ జలంధర్, బోధ నేతల సిబ్బంది:– పి గజానంద్, ఆడే కృష్ణవేణి, సిహెచ్ రుక్మిణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తొలి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న తాండూర్ వాసులు

బెల్లంపల్లి, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ లో గల శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ – సేవా జ్యోతి శరణాలయం లో తాండూర్ వాస్తవ్యులు పర్వతి వెంకటేష్ దంపతుల కూతురు చి"హవిశ్య తొలి పుట్టినరోజు సందర్భంగా శరణాలయం లో కేక్ కట్ చేసి పంచినారు, శరణాలయం కు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేసారు,అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలు మాట్లాడుతూ ఇలాంటి అభాగ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మీకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు,చి"చిన్నారి చిట్టి తల్లి హవిశ్య తొలి పుట్టినరోజు సందర్భంగా శరణాలయం నుండి మా శుభాశీస్సులు, ఇలాగే ఎవరైనా పుట్టినరోజు, పెళ్లి రోజు, పెద్దల పుణ్య తిథి, పండుగలు పర్వదినాలు వివిధ సందర్భాలలో ఏవిధంగా నైనా సరే తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేసి ఆదుకోగలరని కోరుతున్నామని పేర్కొన్నారు, ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే, ఫోన్ ఫే, ఫోన్ నం:9666152321 కు సహాయం అందించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు, బంధు మిత్రులు



శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ కార్డు పైలెట్ సర్వే నివేదిక స్పష్టంగా ఉండాలి

### ప్రత్యేక అధికారి, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కె. ఇలంబర్తి

ఆదిలాబాద్ అక్టోబర్ 5, 2024:
ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే నివేదిక స్పష్టంగా రూపొందించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రత్యేక అధికారి,



రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కె. ఇలంబర్తి అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే నిర్వహణపై రాజస్వ మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బృందాల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు సర్వే నివేదిక ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా ఉండాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో సందేహాలు, పొరపాట్లు ఏమైనా ఉంటే నివృత్తి చేసుకొని స్పష్టమైన నివేదిక రూపొందించాలని తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత ఈ నెల 9వ తేదీన వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని అధికారులు ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల వారి నుండి వివరాలు సేకరించాలని, కుటుంబంలో వయస్సు రీత్యా పెద్దవారైన మహిళను కుటుంబ పెద్దగా నిర్ణయించి మిగిలిన వారిని ఆ వ్యక్తితో కలిగిన సంబంధంతో సహా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. బృంద సభ్యులకు అందించిన జాబితా ప్రకారం పేర్లు, వివరాలు సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా



వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు నిబంధనల ప్రకారం తొలగించి, నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలని, ఉమ్మడి కుటుంబంలో పెళ్లి అయిన వారు ఉంటే వేరుగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పైలెట్ ప్రాజక్టు సర్వేపై ప్రజలకు తెలిసే విధంగా టాం–టాం, ప్రచార విధానాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి, సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సర్వే ప్రక్రియలో ఆధార్ అనుసంధానం, పుట్టిన తేదీ వివరాలు తెలియకపోవడం, ఆఫ్ లైన్ లో ఫోటోలు తీసుకోవడంలో ఇబ్బందులు ఉండడం, సర్వే సమర్థవంతంగా నిర్వహించడానికి ఒక అప్లికేషన్ రూపంలో ఉంటే బావుంటుందని పలు అంశాలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకురాగా, ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అంశాలను, ఫీడ్ బ్యాక్ వివరాలను క్రోడీకరించి తనకు అందించినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు మరువలేనివి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):
మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి అందించిన






సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి హాజరై వెంకట స్వామీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. గడ్డం వెంకటస్వామి 7 సార్లు పార్లమెంటు సభ్యులుగా, 2 సార్లు శాసనసభ్యులుగా ప్రజాక్షేత్రంలో ఎనలేని సేవలు అందించారని, వెంకటస్వామి ట్రస్టు ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించారని, ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని, ఎంతో మందికి పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చారని అన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలో వివిధ పదవులలో పనిచేసి అధికార యంత్రాంగం, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు నీటిని అందించడం, పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక దృష్టి సారించి మురుగు కాలువలను శుభ్రపరచడంపై చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాజకీయ దురంధరుడుగా ప్రజా శ్రేయస్సు, దళితులకు ఆవాసం కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు. గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహనీయుల ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రం భీం వర్ధంతిని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి): ఈనెల 17న ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలోని జోడె ఘాట్ లో నిర్వహించే అమరజీవి కుమ్రం భీం వర్ధంతిని విజయవంతం చేయాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం మండలంలోని తన క్యాంపు కార్యాలయంలో కుమ్రం భీం వర్ధంతికి సంబంధించిన గోడ పత్రిక లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.జల్,జంగల్,జమిన్ నినాదంతో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమరం భీం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొమరం భీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు.ఈ వర్ధంతి సభకు రాష్ట్ర నలుమూలల నుండి ఆదివాసీలు, మేధావులు,కార్మికులు,కర్షకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుమ్రం భీం మనవడు కుమ్రం సోనేరావ్,లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి,మంగీ మాజీ సర్పంచ్ కోట్నాక్



గణపతి, మాజీ సర్పంచ్ పెందుర్ కళావతి,కమిటీ సభ్యులు కుమ్రం మాధవ్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరికలు...

ఉట్నూర్ అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :
ఉట్నూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి ఆయన సతీమణితో పాటు 250 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరి...బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి 250 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ విలువలు కలిగిన నేత గడ్డం వెంకటస్వామి

బోథ్, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)
ఉత్తమ రాజకీయ విలువలు కలిగిన నాయకుడు కాక గడ్డం వెంకటస్వామి అని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకల కార్యక్రమాన్ని శనివారం బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జి వెంకటస్వామి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



అలాగే రాజకీయాల్లో ఉన్నతమైన పదవుల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండేవాడని, పేద ప్రజల గుండెల్లో గుడిసెల వెంకటస్వామిగా ఇప్పటికీ వెలుగొందుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులకు వేతనాల కోసం అనేక పోరాటాలు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపీటీసీలు షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, కురుమే మహేందర్, మహమ్మద్,పిఎసిఎస్ డైరెక్టర్లు గొర్ల రాజు యాదవ్, చాట్ల ఉమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, మెరుగు భోజన్న, రాజశేఖర్, షేక్ షాకీర్, రహీముద్దీన్, అబ్దుల్ హసీబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖంపూర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు

నార్నూర్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి ):
జీపీ ఖంపూర్, నార్నూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం జీపీ ఖంపూర్ లోని ఖాతిగూడ, ఖంపూర్ లో వైద్య శిబిరం నిర్వహించారు హెల్త్ చౌహాన్ చరణ్ దాస్



అన్నారు గ్రామం లో ఇంటి ఇంటి తరుగుతు ఇంటి లో ఉన్న లార్వా, ట్యాంక్ లు డబ్బా కొబ్బరి బొండం లో ఉన్న లార్వా పారబోశారు జీపీ సిబ్బంది తో బ్లీచింగ్ పౌడర్తో పాటు క్లీన్ అండ్ గ్రీన్, చెత్తా చెదారం తొలగింపు కార్యక్రమాలు చేసారు. చెత్తా చెదారాన్ని వాటిని బయటపారేపించారు. . ఇళ్ల దు.శుభ్రంగాఉంచుకోవాలని, ఇంటి ముందు నీళ్లునిలవా ఉంచుకోవద్దు,దోమలు పెరిగే అవకాశం ఎక్కవ ఉంటుంది అన్ని అన్నారు . కార్యక్రమం , గణేష్ కుమారి, , హిమ బిందు ఎల్ హెచ్ పి .,%ఖఅఎ% మానకు బాయి, ఈశ్వరి, అంగన్వాడీ టీచర్ సలాం లక్ష్మి, ఆశా కార్యకర్తలు రంభ బాయి, లక్ష్మి, గ్రామం ప్రజలు పాలుగున్నారు.

## సాయి ప్రియకు సన్మానం..

ఉట్నూర్ అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి): పొట్లూరు మండలంలోని రామ్ నగర్ లో కావన కోకిలా జాదవ్ బంకట లాల్ కూతురు సాయి ప్రియ జాదవ్ కి ఎంబీబీఎస్



సీట్ రావడంతో శ్రీ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు జాదవ్ వసంత రావు, ప్రధాన కార్యదర్శి చవాన్ సేవాదాస్, సభ్యులు బానోత్ రవీందర్ లు శాలివాళ్లతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు... వసంతరావు మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ సీట్ రావడం ఎంతో గర్వకారణం మని, ప్రజలకు సేవ చేయడానికి అవకాశం దొరికిందని అన్నారు. కోర్సు పూర్తి అయిన తర్వాత డాక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేయాలని కోరారు.

## ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 5,( ప్రజా జ్యోతి)
ప్రభుత్వ స్థలంలో ఎలాంటి ని ర్మాణాలు చేపట్టకూడదని, ప్రై వేట్ స్థలాలలో నిర్మాణాలు చే పట్టే వారు రెవిన్యూ, పంచాయి తీ, మున్సిపల్ అధికారుల నుం



డి తప్పనిసరిగా అనుమతి తీ సుకున్న తరువాతనే నిర్మాణా లు చేపట్టాలని, అలాఅనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రభుత్వ భూ మి లేదా మున్సిపల్, గ్రామ పం చాయతీలలో ఉన్న ఖాళీ స్థలా ల్లో ఎలాంటి నిర్మాణాలు చెప ట్టకూడదని జిల్లా పాలనాధికా రి విజ్ఞప్తి చేశారు. ఇంద్రవెల్లి లో గ్రామ పంచాయితీ అనుమతి లేకుండా ప్రభుత్వ, ప్రైవేట్ స్థ లాలలో ఇంద్రవెల్లి మండలం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అనుకొని ఉన్న ప్ర భుత్వ భూమిలో అక్రమంగా ని ర్మాణం చేసిన ఇళ్లు తోపాటు మండలకేంద్రంలో అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణా లు చేపట్టడం జరిగిందని, ఈ సందర్భంగా రెవిన్యూ, పోలీసు, పంచాయితీ, అధికారులు సం యుక్తంగా పరిశీలించి ముంద స్తు నోటీసులు జారీ చేసిననూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మా ణాలు చేపట్టడం జరిగినందున ఇంద్రవెల్లి లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందనీ తెలిపారు.ప్రభుత్వ భూమి లేదా మున్సిపల్, గ్రామ పంచాయతీలలో ఉన్న ఖాళీ స్థ లాల్లో ఎలాంటి నిర్మాణాలు చే పట్టకూడదనీ, ప్రయివేట్ స్థలా ల్లో నిర్మాణాలు చేపట్టే వారు సంబంధిత రెవిన్యూ, పంచా యితి, మున్సిపల్ అధికారుల నుండి అనుమతి తీసుకున్న త రువాతనే నిర్మాణాలు చేపట్టా లని, లేనియెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అంగరంగవైభవంగా దుర్గాదేవికి పూజలు..

ఉట్నూర్ అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):
ఉట్నూర్ మండలంలోని తదితర వాడాలలో దుర్గాదేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. సేవా దాస్ నగరంలో శనివారం దుర్గాదేవి ప్రతిష్టాపన జరిగి మూడో రోజు అవుతు నందున దేవి



మాతకు గాయత్రి దేవిగా భక్తులు అలంకరించారు. పాత ఉట్నూర్, షాంపూర్ ,హస్నాపూర్, లక్కారం, నాయక్ నగర్ లలో దేవి విగ్రహాలను ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు ఆడ, మగ తేడా లేకుండా భక్తులు ఉపవాసాలు ఉంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.

# మాజి మంత్రి ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన చేసిన అభివృద్ధిని మరిపించలేరు..!

## - మాజీ మంత్రి మీద కోపంతో దసరా దీపావళి ఫ్లెక్సీలు తొలగించడం అన్యాయం
## - కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూరిత చర్యలతో రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుంది
## - భారాస జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి): మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు గడవకముందే తొలగించడం కాంగ్రెస్ పార్టీ వికృత చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భారాస జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి మరచి ఇచ్చిన వాగ్దానాలు మరచి పొద్దున లేస్తే నిరంజన్ రెడ్డినీ తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. నిరంజన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి తప్ప కక్ష్యపూరిత చర్యలకు ఎపుడు పాల్పడలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిఫాం మీద గెలిచి కనీస మర్యాద లేకుండా నిరంజన్ రెడ్డి ఫ్లెక్సీలు తొలగించడం నీతిమాలిన చర్య అని దుయ్యబట్టారు. గతంలో ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేసిన వారికి మినిమం వారం రోజులు వాళ్లకు సమయం ఇచ్చామని తెలిపారు. కనీస సమాచారం ఇవ్వకుండా ఫ్లెక్సీలు తొలగించడం కాంగ్రెస్ పార్టీ పరాకాష్టకు నిదర్శనమని విమర్శించారు. డబ్బుల సంచుల కోసం కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి అధికార దాహంతో



పదవులు పొందిన వారికి ప్రజల మనసులో చోటు వుండదని ఇకనైనా కక్ష్య పూరిత చర్యలు మానుకోవాలని హితవు పలికారు. అదే విధంగా పట్టణ అధ్యక్షులు పి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించి 125యూనిట్ల రక్తం సేకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. వనపర్తిలో రాజకీయ పార్టీలు హుందాగా వ్యవహరించేవని కానీ నేటి పాలకులు కక్ష్య పూరితంగా 24 గంటల్లో నిరంజన్ రెడ్డి అభిమానులు కట్టిన ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో తాము కూడా ఛైర్మన్ పదవి చేశామని ఈవిధంగా చేయడం దురదృష్టకరమని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుందని మేము ఏనాడు ఇటువంటి చర్యలకు పాల్పడలేదని అన్నారు. వివేకానంద విగ్రహం దగ్గర మేము ఏర్పాటు చేసుకున్న హోర్డింగ్లో ఎమ్మెల్యే ఫ్లెక్సీ కట్టినా మేము హుందాగా వున్నామని అన్నారు. ఫ్లెక్సీలు తొలగించడం అనాగరిక చర్య అని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీమ్, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, సూర్యవశం గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, సునీల్ వాల్మీకి, వజ్రాల రమేష్, తోట శ్రీను పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలి

## - అక్టోబర్ 15 నుండి 20 వరకు ప్రచార ఉద్యమానికి సిపిఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బార్ పిలుపు

వనపర్తి, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి): పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను, నిత్యావసర



సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసే నిరంకుశ విధానాలని మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారోద్యమంలో భాగంగా అక్టోబర్ 15 నుండి 20 వరకు జిల్లాలో ప్రచార ఉద్యమం నిర్వహించాలని సిపిఎం గా పిలుపునిచ్చారు. శనివారం జిల్లాల్లోని అమరచింతలో జివిఎస్ భవనంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి, జిల్లా నాయకులు బి వెంకటేష్, ఆర్ ఎన్ రమేష్, ఎస్ అజయ్ లు మాట్లాడుతూ.. దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో విలవిలలాడుతుంటే, ప్రధానమంత్రి మోడీ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో బిజీగా గడుపుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు తగ్గించడం లేదని, ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండుకునేలాగా కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్ ధరల వలన కూరగాయలు, ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పండుగ రోజుల్లో కూడా ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై బిజెపి భారాలు వేయడం దారుణమని అన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి విధానాలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, నిరుద్యోగం, పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకి కట్టబెట్టే విధానాలను మోడి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది అత్యంత దుర్మార్గమని దుయ్యబట్టారు. జమిలి ఎన్నికల పేరుతో ప్రజల ప్రజాస్వామిక హక్కులను, రాష్ట్రాల హక్కులను హరించి, నిరంకుశ విధానాలని దేశంపై రుద్దాలని, ప్రజాస్వామ్యాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీయాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని, దీన్ని ప్రజలు తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని శాఖలు ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించాలని, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచార ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 6న వనపర్తి లోని కల్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో సిపిఎం ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకురారాలు లక్ష్మి దేవమ్మ సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి ముఖ్య వ్యక్తులుగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ కేంద్రకమిటీ సభ్యులు మాజీ ఎంపీ పి మధు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ టీ సాగర్ లు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. నవంబర్ 9, 10 తేదీలలో సిపిఎం జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండలంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మహాసభ మొదటి రోజు భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని వారు వివరించారు. కావున జిల్లా మాసంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నారాయణపేటలో పర్యటించిన ముఖ్యమంత్రి కార్యదర్శి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్05: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యదర్శి కే.మాణిక రాజ్ ఐఏఎస్ శనివారం నారాయణపేటలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా నారాయణపేట మండలంలోని అప్పంపల్లి వద్ద గల నూతన మెడికల్ కళాశాల భవనం వద్ద సీఎం కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల,స్థానిక ఆర్డిఓ మధుమోహన్ పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం ఆయన కలెక్టర్ తో కలిసి మెడికల్ కళాశాలలోని కళాశాల కౌన్సిల్ హాల్, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అసోసియేటెడ్ ప్రొఫెసర్ గదులను పరిశీలించారు.మెడికల్ కళాశాల ఆవరణలోని ఖాళీ స్థలాన్ని కూడా చూశారు. కళాశాలలో ఇంతవరకు వచ్చిన అడ్మిషన్లు,హాస్టల్, విద్యార్థులకు భోజన వసతి ఎక్కడ ఏర్పాటు చేస్తారని అడగడంతో స్పందించిన కలెక్టర్ మెడికల్ విద్యార్థులకు నారాయణపేటలో హాస్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,అక్కడి నుంచి విద్యార్థులు మెడికల్ కళాశాలకు వచ్చేందుకు బస్సు సౌకర్యం కూడా కల్పించినట్లు







తెలిపారు.అయితే మెడికల్ విద్యార్థులు హాస్టల్లోనే అల్పాహారం,రాత్రి భోజనం చేస్తారని,కళాశాలలో కేవలం మధ్యాహ్నం భోజనం మాత్రమే చేస్తారని వైద్యశాఖ అధికారులు సీఎం కార్యదర్శి కి తెలిపారు. కళాశాలలో మిగిలిపోయిన లిఫ్ట్, ఇతర పనులను వెంటనే పూర్తి చేయాలని సీఎం కార్యదర్శి టి ఎస్ ఎం ఐ డి సి అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన కలెక్టర్ తో కలిసి నారాయణపేట పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో గల డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాలు వెరిఫికేషన్ సెంటర్ ను తనిఖీ చేశారు. సెంటర్ లో డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాలకు వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన ఎలా చేస్తున్నారని,ధ్రువ పత్రాల పరిశీలనకు ఇంకా ఎంతమంది అభ్యర్థులు రావాల్సి ఉందని అడిగి తెలుసుకున్నారు. ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా చేయాలని సూచించారు.ఆ తర్వాత ఆయన జిల్లా కేంద్రంలోని పైలట్ వార్డు అయిన 15 ను సందర్శించి డిజిటల్ కుటుంబ సర్వే ఎలా చేస్తున్నారని, వార్డులో ఎన్ని నివాసాల సర్వే జరుగుతోందని అడిగారు.మొత్తం 242 నివాసాలకు గాను దాదాపు సర్వే 90 శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు.కొత్తగా 60 కుటుంబాల పేర్లను నమోదు చేయడం జరిగిందని,రోడ్డు విస్తరణ లో 24 ఇంటి నంబర్లు డిలీట్ అయ్యాయని,దాదాపు 142 మంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని, 66 మంది చనిపోయారని మున్సిపల్ కమిషనర్ సిఎం కార్యదర్శికి వివరించారు. కొత్త కుటుంబాల నమోదు ఎలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించగా గతంలో ఉమ్మడి కుటుంబాలలో ఉన్న వాళ్ళు ఇప్పుడు కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. అయితే ఫార్మాట్ తో ఎలాంటి సమస్య లేదు కదా అని సీఎం కార్యదర్శి ప్రశ్నించగా, ఏమి లేవని సర్వే సిబ్బంది తెలిపారు. చివరగా సిఎం కార్యదర్శి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ ఆన్ లైన్ నమోదు, ఫార్మసీలో ఈ ఔషధి నమోదును పరిశీలించారు. ఆస్పత్రిలో లేని మందులను ఎందుకు బయటికి రాసి పంపించారని అక్కడి సిబ్బందిని ఆయన నిలదీశారు.రోగులు నమోదు చేసుకున్న వివరాలు తర్వాత కూడా అందుబాటులో ఉంటాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, మెడికల్ కళాశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు

(ప్రజా జ్యోతి) అక్టోబర్ 5 వంగూర్

ఉప్పల్ పహాడ్ గ్రామములోని అంగన్వాడీ కేంద్రములో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పద్మ, ఏ ఎన్ ఎం లక్ష్మీ దేవమ్మ మరియు ఆశా కార్యకర్త ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు ప్రతీ బుధవారము నాడు ఆరోగ్య ఉపకేంద్రములలో మరియు శనివారములు ప్రక్కన గ్రామములలో డ్యూ ఉన్న గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలు అందరికీ సంబంధిత ఏ ఎన్ ఎం లు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయాలని మరియు ఆన్లైన్లో నమోదు చేయాలని, సంబంధిత సూపర్ వైజర్లు పర్యవేక్షణ చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరు వైద్యాధికారి డాక్టర్ శ్రుతి తెలియజేయడం జరిగింది



# నేటి తరాలకు గడ్డం వెంకటస్వామి జీవితం స్ఫూర్తిగా నిలుస్తుంది:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల అక్టోబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి,కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి అవరణలో కలెక్టరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర పోషించారని, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. సింగరేణి కార్మికుల



హక్కులు కాపాడేందుకు,వారి జీవితాల్లో మంచి మార్పు తీసుకురావడానికి ఎంతో కృషి చేశారన్నారు.ఆయన సంకల్పం,పట్టుదల,ప్రజల పట్ల ఆయనకున్న అనురాగం అందరికీ ఆదర్శప్రాయమని, నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణ,ఏ.ఓ. వీర భద్రప్ప,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ ,ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు,ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ, జిల్లా అధికారులు,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడవరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారంలో అమ్మవారు

గద్వాల అక్టోబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత దేవాలయంలో శనివారం వాసవి మాతను శ్రీవెంకటేశ్వర స్వామి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం గోపూజ,దుర్గా హెూమం కార్యక్రమాలు.అలాగే



పూజ కార్యక్రమాలలో విశిష్ట పూజాదాతలు నరహరి మంజుల,సురేష్ చిందుకూరి, రాఘవేంద్ర,పల్లా వెంకటేష్, అభిషేక పూజాదాతలు నరహరి పద్మా వెంకటేష్,చెవ్వ రాములు,బిలకంటి అమర్నాథ్,పుణ్యమూర్తి, రాంప్రసాద్ అండ్ బ్రదర్స్ వారు అమ్మవారిని పూజించడం జరిగింది.దసరా నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నటువంటి పూజలలో ఆర్యవైశ్య భక్తాదులు,ఆర్యవైశ్య కార్యవర్గము మల్దకల్ మండల అధ్యక్షులు ఇల్లూరు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదం శ్రీనివాసులు,ఆర్యవైశ్య సంఘ స్థాపకులు స్టేట్ కౌన్సిల్ నెంబర్ మనసాని నాగరాజు, మండల ఆవోప సంఘ అధ్యక్షులు నరహరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,యువజన సంఘం అధ్యక్షులు నరహరి ప్రవీణ్, మహిళా సంఘం అధ్యక్షులు ఇల్లూరు పద్మజ,అభివృద్ధి కమిటీ సలహాదారులు ఇల్లూరి సత్యనారాయణ,సాయికుమార్, పల్లా తిమ్మయ్య,ఇల్లూరు గంగాధర్,పల్లా వెంకటేష్ వీరి ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

# అధికారులు ప్రభుత్వ వారదులుగా పని చేయాలి

## - ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
## - జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పనిచేయాలని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓ లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా రాయితీ గ్యాస్ సిలిండర్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి రాయితీ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గృహ జ్యోతి పథకం కింద చేపట్టిన కరెంట్ జీరో కరెంట్ బిల్లును సైతం ప్రతి ఒక్క వినియోగదారునికి ఉపయోగపడేలా మండల స్థాయిలోని ఎంపీడీవోలు దృష్టిసారించి లబ్ధిదారులకు రాయితీ అందేలా చూడాలని ఆయన అన్నారు. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్ ల ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని ఈఈ మల్లయ్య, డిఈ బండారి శ్రీనివాస్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు అండగా ఉంటా

## -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 05:

ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం నాగర్కర్నూల్ మండల పరిధిలోని గన్యాగుల గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనాన్న ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజులు అడిగిన విధంగా జిల్లా కలెక్టర్ తో చర్చించి ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే ముదిరాజులకు అందించేందుకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేయాలని మత్స్య శాఖ ఏడిని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను ఆదుకునేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని అధిక ప్రయోజనాలు పొందాలని అన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మందికి లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికి మంత్రి పదవి దక్కి అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు,ముదిరాజు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళాకారుడు కరుణాకర్‌కి చైతన్య కళాబృందం వారి చేయూత



**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలోని తురకల సోమవారం గ్రామానికి చెందిన ఆకుల పెళ్లి కరుణాకర్ వరంగల్ జిల్లా కళాకారుడు ప్రభుత్వం చేపట్టే పలు రకాల సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో తన వంతు పాత్ర పోషించి ప్రజలను చైతన్యం పరిచిన వారు కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చైతన్య కళాబృందం వారు కరుణాకర్ కుటుంబానికి 7,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వల్లందాసు లక్ష్మణ్,బరిగల వెంకన్న,కందిక సుధాకర్,ఇజ్జగిరి గణేష్,గొలుసుల రంజిత్,గొరారపు యుగేందర్,నరుకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఏఎస్సై రాజమౌళి సూచనలు



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 05( ప్రజాజ్యోతి ) :** ఆటో డ్రైవర్లు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలి. అజాగ్రత్త, అతివేగం పనికి రాదు అని మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ గుజ్జేటి వేణు ఆదేశాల మేరకు ఏఎస్సై రాజమౌళి ఆటో డ్రైవర్లకు తగిన సూచనలు చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ, విజయ దశమి దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులు సొంత గ్రామాలకు వెళ్లడం జరుగుతుందని, ప్రయాణికులను మీరు తరలించు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓవర్ స్పీడ్ గా వెళ్లకూడదు, త్రాగి ఆటోలు నడపకూడదని సూచించారు. అదే విధంగా మీరు మీ యొక్క ఆటోలకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకో బడతాయాని ఏ ఎస్సై రాజమౌళి ఆటో డ్రైవర్లను హెచ్చరించారు.

## బతుకమ్మ, దసరా పండగ ప్రశాంతంగా జరుపుకుందాం

*** గ్రామ ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి కొర్ర రాజారాం**



**శాయంపేట,అక్టోబర్ 5 ప్రజాజ్యోతి:** బతుకమ్మ, దసరా పండుగని పురస్కరించుకొని గ్రామ ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి కొర్ర రాజారాం. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి, అల్లర్లకు పాటుపడకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామ కుల పెద్దలు, ప్రజా ప్రతినిధులను దసరా ఉత్సవాలపై వారి నిర్ణయాలను అడిగి తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవడానికి గ్రామ ప్రజల యొక్క సహకారం, ప్రజా ప్రతినిధుల యొక్క సహకారం తప్పకుండా ఉండాలని కోరారు. గ్రామ ప్రజల నిర్ణయాలు, ప్రజా ప్రతినిధుల ఆలోచనల మేరకు దసరా ఉత్సవాల ఏర్పాటను విజయవంతం చేస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, గ్రామ మాజీ సర్పంచి పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వైద్యుల వెంకటరాజిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ అంకేశ్వరపు మొగిలి, శాయంపేట పిఏసిఏ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్యుల పవన్ రెడ్డి, గ్రామ వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్ర ఘంటా అవతారంలో దుర్గా మాత

*** మూడవ రోజు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**



**ఆత్మకూరు, అక్టోబర్ 05, (ప్రజా జ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు దుర్గా మాత కు మూడవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారు చంద్ర గంటా రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారికి గులాబీ వర్ణం చీరతో అలంకరించి, కొబ్బరి అన్నం ప్రసాదంగా సమర్పించారు. చంద్ర ఘంటా రూపంలో దర్శనమిచ్చిన అమ్మ వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు.

# రెండు గ్రామాల్లో కార్డెన్ సర్చ్



**శాయంపేట అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :** మండలంలోని సూర్య నాయక్ తండ గంగిరేణి గూడెం గ్రామాల్లో శనివారం ఏసీపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించమని ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పరకాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్,ఎక్సైజ్ సిబ్బంది కలిసి రెండు గ్రామాలలో గుడుంబా స్థావరాలపై తనిఖీలు నిర్వహించామన్నారు. ఏడుగురు వ్యక్తుల నుండి 1500 లీటర్ల బెల్లం పానకాన్ని 35 లీటర్ల గుడుంబాను సాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన బానోతు శోభన్, మాలోతు రా జేందర్, సూర్య నాయక్ తండా గ్రామానికి చెందిన జరుపు ల లచ్చు, మమత, లావుడియా జమార్, లావుడియా శ్రీని వాస్, మాలోతు రాజు, వీరి దగ్గరున్న బెల్లం పానకాన్ని గుడుంబాను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం ఏసిపి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గుడుంబా నిర్మూలనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని, గుడుంబా తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట సిఐ రంజిత్ రావు,పరకాల సిఐ క్రాంతి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఎక్సైజ్ సీఐ తాతాజీ, రమేష్ చంద్ర, నలుగురు ఎస్సైలు 45 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*** సర్వోదయ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్**




**దామెర, అక్టోబర్ 05, (ప్రజా జ్యోతి):** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ పిలుపునిచ్చారు. శనివారం దామెర మండలం పసరగొండ గ్రామంలో లింగాదారిత హింస నివారణ, మహిళ రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్ల లను రక్షించు కోవడం అందరి భాద్యత అన్నారు. ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రము లో ఆడపిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉందని (932:1000), ఆడపిల్ల ల సంరక్షణ కోసం అందరు భాద్యత తీసుకోవాలని అన్నారు. ఆడపిల్లల సంక్షేమం కోసం కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న బేటీ బచావో, బేటీ పడవో కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు జరగాలని అన్నారు. మొదటి కాన్పు లో ఆడపిల్ల పుట్టినప్పుడు, రెండవ కాన్పు లో కూడా ఆడపిల్ల పుడుతుందేమో అని లింగ నిర్ధారణ పరీక్షలు చేయించు కుంటున్నారని ఇది చట్టరీత్యా నేరం అని అన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన చిన్న తనం నుంచే అలవాటు చేయాలనీ అన్నారు. కుటుంబ స్థాయి నుంచే ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా పెంచడం ద్వారా, ఆడ పిల్లలు అన్ని అంశాలల్లో మగ పిల్లలకు సమానం అవకాశాలు కల్పించాలి అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడ పిల్లల సంరక్షణ కోసం అనేక ప్రోత్సహం, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆడపిల్లల లింగ నిష్పత్తి మగ పిల్లలతో సమానంగా లేదు అని తెలిపారు. సమాజం లో మహిళలపై జరుతున్న హింసను నిర్మూలించటానికి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రానిస్తున్న మహిళలు వివక్షకు గురుతున్నారని అన్నారు. కుటుంబ స్థాయి నుంచే స్త్రీ పురుషులు సమానం అని మార్పు రావాలి అని కోరారు. మండల సమాఖ్య వైస్ ప్రసిడెంట్ కే పద్మ మాట్లాడుతూ.. ప్రతి మహిళా మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి అన్ని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రం సమస్యల్లో ఉన్న మహిళలు 181 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించి మహిళల సమస్యలు పరిష్కరించుకోవాలి అన్ని అన్నారు. సర్వో దయ సంస్థ అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాదించాలి అని అన్నారు. సర్వోదయ నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి సభ్యులు శిక్షణ అంశాలను గ్రామం లోని తోటి మహిళలతో పంచుకొని వారిలో సహాయపడాలని అన్నారు. ఈ కార్యక్రమం సీఏ లు షమీమ్ మరియా, అంగన్వాడీ టీచర్స్, యూత్ సభ్యుల బాబురావు& ఇస్మాయిల్ స్వయం సహాయక సంఘాల లీడర్స్, సర్వోదయ సంస్థ సభ్యులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరని ఎమ్మెల్యే కల..

**రాజకీయాలపై చెరగని ముద్రవేసిన నూకల నరేష్ రెడ్డి**



**మరిపెడ,అక్టోబర్05 (ప్రజా జ్యోతి)** నూకల నరేష్ రెడ్డి. రాష్ట్రరాజకీయాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు.40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తనదైన పాత్ర పోషించారు ఆయన. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షతో 2010లో కేసీఆర్తో కలిసి తన ప్రయాణాన్ని కొనసాగించిన ఆయన మారుతున్న రాజకీయ పరిస్థితుల దృశ్య గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**కుటుంబ నేపథ్యం..!**

నూకల నరేష్ రెడ్డి తల్లిదండ్రులు నూకల రఘునాధ రెడ్డి మనోరమ. భార్య రజినమ్మ,కుమారులు అనిరుద్ రెడ్డి, అభినవరెడ్డి.1951 జన్మించిన నరేష్ రెడ్డి వయసు 73 సంవత్సరాలు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆయనహైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలోశుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు.ఈయనకు వ్యవసాయం అంటేచాలామక్కువ. ఆయనకు తన సొంత గ్రామమైన పురుషోత్తమగూడెంలో 300 ఎకరాలు భూమి ఉంది. తన వ్యవసాయ క్షేత్రానికి ఏరువాకఅని కూడా పిలుస్తారు.

**నెరవేరని ఎమ్మెల్యే కల**

జనరల్ స్థానంలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ నూకలకు కాలం కలిసి రాలేదు. 1989లో కాలం కలిసి హైకమాండ్ టికెట్ ఇచ్చినప్పటికీ ఇక్కడి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆ టికెట్ రెడ్యానాయక్ కు వెళ్ళింది. 1994లో నూకలకే టికెట్ కన్ఫామ్ అంటూ ప్రచారంలో ఉన్న. అయినప్పటికీ అధిష్ఠానం టికెట్ రెడ్యాకు ఇవ్వడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి రెండు స్థానంలో నిలిచాడు. 1999 టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత వర్ధన్నపేట నియోజకవర్గంలోని రాయపర్తి మండల జడ్పీటీసీగా 2000 నుంచి 2005 సంవత్సరం వరకు పదవిలో కొనసాగారు. అనంతరం 2009లో ఎస్టీ రిజర్వుడు కావడంతో పోటీలో పాల్గొనే పరిస్థితి లేకపోయింది. 2010 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరిక్రియాశీలక పాత్ర పోషించారు. అనంతరంమారుతున్న రాజకీయాల పరిణామాలు దృష్ట్యాకాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**రాజకీయ దూరందరుడు.!**

రాజకీయాల్లో గెలుపు ఓటమిలు ఏ విధంగా ఉన్నప్పటికీ రాజకీయ చాణిక్యుడిగా నూకల పేరుసంపాదించు కున్నారు. 40సంవత్సరాల సుదీర్ఘ రాజకీయా అనుభవం కలిగిన నాయకుడిగా యువతను రాజకీయల్లోకి ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషించాడనే చెప్పాలి. ప్రస్తుతం ఆయన శిష్యులు ఎంతోమంది పదవులు అనుభవిస్తున్నారు.

**యువతకు ప్రోత్సాహం.!**

చదువు, క్రీడల పట్ల ఆసక్తి కనపరిచే యువతకు నూకల ఆపన్నహస్తం అందించేవాడు. ఇందులో భాగంగా స్నేహ యూత్న స్థాపించి సేవా కార్యక్రమాలు కొనసాగించారు. దీని ద్వారా ఎంతోమందికి లబ్ధిచేకూరిందనే చెప్పాలి.

**అంత్యక్రియలు పూర్తి**

నూకల మృతి పట్ల రాజకీయాలకు అతీతంగా పలువురు సంతాపం ప్రకటించారు. ఆయన స్వస్థలమైనమరిపెడ పురుషోత్తమగూడెంలో నిమండలం, ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో ప్రజలు, అభిమానుల సందర్శనార్థం ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. జిల్లాలోని వివిధ పార్టీల శ్రేణులు, నాయకులతో పాటు ప్రజలు తరలివచ్చి నూకలకు నివాళి అర్పించారు. రాజకీయ ప్రముఖులు సైతం నరేష్ రెడ్డిని కడచూపు చూసి వెళ్తున్నారు.ఈ రోజు మధ్యాహ్నం తర్వాత అంత్యక్రియలు పూర్తి చేశారు.

# రంగలీల మైదానాన్ని సందర్శించిన వరంగల్ ఏసిపి



**- బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** విజయదశమి (దసరా) పండుగ రోజున నగరంలోని ఉర్సు గుట్ట (రంగలీలా మైదానం) లో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంగా వైభవంగా రావణ వధ దసరా ఉత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగా శనివారం వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మిల్స్ కాలనీ ఎస్సై సురేష్ మరియు దసరా ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ నందిరాం నాయక్ మాట్లాడుతూ రంగలీల మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భారీ వాహనాలు, ఫోర్ వీలర్, కార్లు మొదలైనవి ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటుచేసిన పాయింట్లలోనే పార్కింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండల వెంకన్న గౌడ్, సహ కోశాధికారి శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్,ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హేమాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**మంగపేట, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) .** రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు దసరా సెలవులు కావడంతో పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.కాగా శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి అమ్మవార్లకి శాంతి కళ్యాణం నిర్వాహించారు.

అనంతరం భక్తులు స్వా మి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దు ముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చే సిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, ఆలయ అర్చకులు, భక్తులు,అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య సంఘంలో ముగ్గురికి చోటు



**నెక్కొండ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘంలో నెక్కొండ మండలం నుండి ముగ్గురికి చోటు కల్పిం చిన జిల్లా ఆర్యవైశ్య సంఘం. ముగ్గురిలో మారం రాము, గో రంటల వెంకట నారాయణ,దేసు లక్ష్మణ్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు వంగేటి అశోక్ ,గంధ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సం ఘం నూతన అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, లకు వారు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ ముగ్గురు ఈనెల ఆరో తారీకు ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్ లోగల గోల్డెన్ గార్డెన్స్ లో ప్రమాణ స్వీకారం చేయను న్నట్టు జిల్లా కమిటీ నుండి వీరికి ఆదేశాలు అందినాయి. ఆర్య వైశ్యుల అభివృద్ధి కోసం మా వంతుగా కృషి చేస్తామని మారం రాము, గోరంట్ల వెంకటనారాయణ, దేసు లక్ష్మణ్ లు అన్నారు.

## రావుల నరసింహారెడ్డిని పరామర్శించిన దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. ఆయనతోపాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ అభయ ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ కొల్లి వెంకట సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరబోయిన రమేష్ ఎండి ఖలీల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ ఎండి అన్వర్ ఎండి అఫ్జల్ గంధం సుధాకర్ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న గడ్డం ఆనందం కక్కెర్ల ఐలయ్య ఈదునూరి ప్రభాకర్ ముద్రబోయినా శ్రీకాంత్ కక్కర్ల నాగయ్య తల్లపెల్లి భాస్కర్ వడ్డె సూర్యనారాయణ దుర్గాల అశోక్ తాళ్లపల్లి చెన్నకేశవులు తోపనపల్లి మాజీ సర్పంచ్ ఫకీర్ హమీద్ వడ్డారి సారయ్యా వద్దురి కుమార్ జంజాల యాకుబ్ తాటికాయల యకయ్యా కందిక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూకల మృతి జిల్లా రాజకీయాలకు తీరని లోటు

*** బృందంతో వెళ్లి నివాళులర్పించిన**
*** సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



**మరిపెడ,అక్టోబర్05 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల నరేష్ రెడ్డి అకాల మరణం జిల్లా రాజకీయాలకు తీరని లోటని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.శనివారం పురుషోత్తమాయగూడెం గ్రామంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో నరేష్ రెడ్డి పార్దేహానికి సందర్శించిపూలమాలలతోసిపిఐ(ఎం) జిల్లా బృందం ఘనంగా నివాళులర్పించింది.ఈ సందర్భంగా ఆయన రాజకీయంగా వివిధ వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఆయన వెంట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సుర్నపు సోమయ్య, అలవాల వీరయ్య, ఆకుల రాజు,మండల కార్యదర్శి దుండి వీరన్న,మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య,గుండ గాని ధుసూదన్,షేక్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

## మల్లూరు సొసైటీ భూమికి కొలతలు నిర్వహించిన రెవెన్యూ అధికారులు.

**మంగపేట, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి).** మండలంలోని మల్లూరు ప్రాథమిక సహకార సంఘానికి చెందిన భూమిని కొంత మంది తప్పుడు పత్రాలతో ఆక్రమించుకున్నారని ప్రాథమిక సహకార సంఘ సిఈఓ జగన్నాధరావు, చైర్మెన్ తోట రమేష్, రైతులు రెవెన్యూ అధికారులకు తెలపడంతో మల్లూరు లోని సర్వే నెంబర్ 9 లో గల 17 గుంటల విస్తీర్ణంకు గ్రామ నక్ష, టిప్పన్, రెవెన్యూ రికార్డుల ప్రకారం రైతులు, గ్రామస్తులు, ప్రాథమిక సహకార సంఘం అధికారులు సభ్యులు సమక్షంలో రెవెన్యూ సిబ్బంది కొలతలు జరిపి హద్దులు చూపించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘ చైర్మెన్ తోట రమేష్, సొసైటీ సిఈఓ షహమీర్ జగన్నాధరావు, డైరెక్టర్ కోడం భాలకృష్ణ, సొసైటీ మాజీ చైర్మెన్ వళ్ళిపల్లి శివ ప్రసాద్, సిపిఎం నాయకులు ఎల్ పి ముత్యాలు, ప్రసాద్, తహశీల్దార్ మల్లేశ్వర రావు, ఆర్ ఐ శ్రీనివాస్, రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

రామన్నపేట, అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి): రామన్నపేట తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో మాజీ



కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) 95వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీఓ భూక్య యాకూబ్ నాయక్, సీనియర్ సహాయకులు గాలయ్య, ఆర్ ఐ లు శోభ, రాజేశ్వర్, స్రవంతి, శైలజ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

హాలియా,అక్టోబర్5(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీలో మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం మున్సిపల్




కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.పలువురు మున్సిపల్ అధికారులు నాయకులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానీయుడని కొనియాడారు.తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్,వైస్ చైర్మన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు,ఆర్వో శ్రీధర్ రెడ్డి,కరుణాకర్,శ్రీశైలం మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు డిజిటల్ కార్డు సర్వేకు సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి,అక్టోబర్ 5(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు యొక్క సర్వే కార్య క్రమమును,చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటే శ్వర్లు స్థానిక 15వ,వార్డ్ అర్బన్ కాలనీ యందు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి సర్వే చేయు చున్న వివరములను సంబందిత పురపాలక సంఘ అధికారులను



అడిగి తెలుసు కోవడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ తమ నివాసాలలో,అందుబాటులో యుండి మీయొక్క ఆధార్ కార్డులు,వివరములు మరియు కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉండగలరని కోరారు.అలాగే మీ ఇంటికి వచ్చే అధికారులకు పూర్తి సమాచారము,అందజేసి సిబ్బందికి సహకరించగలరని కోరారు.ఈ కార్య క్రమంలో, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి,వార్డు సభ్యులు,నాజియా రెహమాన్ జహంగీర్,కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్.మున్సిపల్అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవిగా వెలసిన అమ్మవారు

**ముత్యాలమ్మ బజారులో ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**
**అన్నదానం నిర్వహించిన మేళ్ల రాము ముదిరాజు, కీర్తన**

దేవరకొండ, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి ): దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ బజార్లో ఉన్న ముత్యాలమ్మ





దేవాలయంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా రోజుకో వేషధారణలో రోజుకొక అమ్మవారిగా మనకు దర్శనమిస్తుంటారు. భక్తిశ్రద్ధలతో మహిళలు రోజు అమ్మవారిని దర్శించుకుంటూ ఘనంగా పూజలు నిర్వహిస్తారు. అయితే నాలుగో రోజైనా అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనమిచ్చిన సందర్భంగా ముత్యాలమ్మ బజారులో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా పవిత్రమైన అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరిపై ఉండాలని మహా అన్నదాన కార్యక్రమాన్ని మేళ్ల రాము ముదిరాజు కీర్తనల ఆధ్వర్యంలో నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే అమ్మవారిని భక్తులు దర్శించుకుని అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేతాల వెంకటేష్ యాదవ్, గుండాల అంజయ్య, నాగరాజు, పంగ అజయ్, ఎం వెంకటయ్య, తోటిపల్లి శంకర్,చరణ్, నేతల చందు, జింకల విజయ్, తుకారం శివ, అజయ్ చిత్రాల, నిమ్మల గణేష్, మరియు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా నూతన రెవెన్యూ చట్టం

## – ఆర్ఓఆర్ చట్టంలో తప్పొప్పులను సవరిస్తున్నాం
## – రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

నిడమనూరు,అక్టోబర్ 05(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెవిన్యూ చట్టంలో మార్పులను తీసుకువచ్చి దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా నూతన రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టాన్ని తీసుకురానున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు .ప్రస్తుతం ఉన్న రెవెన్యూ చట్టంలో తప్పొప్పులను సవరించి,అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించి నూతన చట్టాన్ని తీసుకువచ్చేందుకు ఉద్దేశించి పైలెట్ ప్రాజెక్టు డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఇక్కడే బహిరంగ సభ ఏర్పాటు చేసి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచుతామని మంత్రి వెల్లడించారు. గతంలో చెప్పినట్లుగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మొదటి విడతలో 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా నాగార్జునసాగర్ బత్తుల లక్ష్మారెడ్డి అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో సైతం గతంలో పట్టాలు ఇచ్చినప్పటికి ధరణిలో నమోదు కాక రుణమాఫీ వంటివి రైతులకు రాలేదని, అందువల్ల తిరుమలగిరి సాగర్ మాదిరిగానే అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాలలో సైతం సర్వే నిర్వహించాలని కోరారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఫారెస్ట్ భూములు సాగు భూములను రెవిన్యూ, ఫారెస్ట్ భూములుగా గుర్తి హద్దులు నిర్ణయించాలని, సాదా బైనమా సమస్యలు హద్దులు నిర్ణయించాలని, సాదా బైనమా సమస్యలను కూడా పరిష్కరించాలని, 424 సర్వే నెంబర్లు ఉన్న భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించాలని, గుర్తించిన భూములకు పట్టాలతో పాటు, రైతుబంధు, రైతు బీమా ఇవ్వాలని కోరారు.





కింద ఎంపిక చేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్)మండలం గ్రామంలో నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెచ్చిన 2020 రెవెన్యూ చట్టం, ధరణి వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. 2020 చట్టాన్ని అలాగే ధరణిలోని తప్పొప్పులను సవరించేందుకు దేశంలోని అన్ని రెవెన్యూ చట్టాలను పరిశీలించి మేలైన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరించి పబ్లిక్ డొమైన్ లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని ,నూతన రెవెన్యూ చట్టంపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే చట్టం తీసుకురావాలని,అలాగే ప్రధాన ప్రతిపక్ష పార్టీల సూచనలు సైతం పరిగణలోకి తీసుకొని అతి కొద్ది రోజుల్లోనే నూతన రెవెన్యూ చట్టాన్ని ప్రజల ముందుకు తీసుకురాబోతున్నామని మంత్రి వెల్లడించారు. అర్హులైన పేదవారికి ప్రభుత్వ భూములు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, ప్రత్యేకించి తిరుమలగిరి (సాగర్ )లో కొంతమంది పొజిషన్లో ఉన్నప్పటికి పట్టాలు లేవని, పట్టాలున్న వారికి భూమిలేదని, అలాగే ఎవాక్యూవేషన్ ప్రాపర్టీ కి సంబంధించి, ఇతర ప్రభుత్వ భూములకు సంబంధించిన చేస్తున్న సర్వే పూర్తయిన తర్వాత సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. తిరుమలగిరి సాగర్ లో 4300ఎకరాల్లో సుమారు 13 వేల ఎకరాలకు బోగస్ పట్టా పాస్ పుస్తకాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తమ దృష్టికి తీసుకు వచ్చారు .ప్రభుత్వం పేదలకు మంచి చేయాలన్నదే తపన అన్నారు. ప్రభుత్వాస్తులన్నీ పేదవాడికి చెందాలని, పేదవాడికి చెందేలా ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని చెప్పారు తిరుమలగిరి (సాగర్) లోని 3500 నుండి 4 వేల ఎకరాలకు అర్హులైన పేదవారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని,అర్హులైన పేదవారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని,



నియోజకవర్గానికి 5000 ఇండ్లు ఇస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి సర్టిఫికెట్లు లేక బ్యాంకులో మార్టేజ్ లో ఉన్న వాటిని ఆ మార్ట్ గేజ్ అప్పు నిలిపివేసి లబ్ధిదారులకే ఆ ఇండ్లు సొంతం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.అలాగే గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై గృహనిర్మాణ శాఖలో ఉన్న హక్కు పత్రాలు పెండింగ్ లో ఉన్నాయని, ఆ పెండింగ్ ను క్లియర్ చేసి లబ్ధిదారులందరికీ ఆ హక్కు పత్రాలు ఇచ్చేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ ధరణితో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ధరణిలోని తప్పులను, పాత చట్టంలోని తప్పులను సరి చేసేందుకు తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం సంతోషమని, గత రెండు నెలలుగా రెవెన్యూ అధికారులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని, తిరుమలగిరి (సాగర్) లోని భూముల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఫారెస్ట్ భూములకు సంబంధించి సంయుక్త తనిఖీలు నిర్వహించి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వాలని, అలాగే రిహాబిలిటేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు చేసుకుంటున్న రైతులను గుర్తించి పట్టాలు ఇవ్వాలని, కొన్నిచోట్ల రెతులు అటవీ భూముల సేద్యం చేసుకుంటున్న చోట అధికారులు అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలగిరి (సాగర్ )తో పాటు,రాష్ట్రవ్యాప్తంగా ధరణి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి సాగర్ ని ఎంపిక చేయడం జరిగిందని, దీంతో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ముఖాముఖికి హాజరైన నెల్లికల్ గ్రామానికి చెందిన రైతు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ధరణిలో పదేళ్లుగా జరిగింది.నూతన ప్రభుత్వం తీసుకురానున్న కొత్త చట్టం వల్ల రెండు నెలల్లో జరిగనుందని, ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరో రైతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో రెవెన్యూ, ఫారెస్ట్ పట్టాలతో సమస్యలు ఉండేవని, ఇప్పుడు ఈ సమస్యలు పరిష్కారం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. పెద్ద చెరువు తండాకు చెందిన రైతు రమేష్ మాట్లాడుతూ 60, 70 ఏళ్లుగా తమ భూముల సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని, నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు న్యాయం జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

మరో రైతు పుణ్యా నాయక్ మాట్లాడుతూ పాత చట్టంస్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చేందుకు ప్రభుత్వంపైలట్ ప్రాజెక్టుగా తమ మండలంలో సర్వే చేసి దాదాపు90% సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేసిందని,ఇందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భూమి మీదఉన్న వారికే పట్టాలు ఇచ్చేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. రైతు ముని నాయక్ మాట్లాడుతూ భూ సమస్యలు ఎక్కువగా కృష్ణపట్టి,తిరుమలగిరి సాగర్ లోనే ఉన్నాయని, గతంలోపట్టాలు ఇచ్చినప్పటికీ ధరణి తర్వాత అవి కనిపించడంలేదని, ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మేదరి ఎల్లమ్మ మాట్లాడుతూ గతంలో తమభూములకు పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడ్డామని,ఇప్పుడు పట్టాలు వస్తున్నందుకు చాలా సంతోషంగాఉందని అన్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తిరుమలగిరి (సాగర్) లో పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన, నూతన చట్టం కింద నిర్వహించిన సర్వే వివరాల ,భూముల వివరాలను తెలియజేస్తూ మండలం మొత్తంలో 14 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, 8 గ్రామాల్లో భూ సమస్యలు ఉండగా, పట్టాల భూములలో సైతం సమస్యలు ఉన్నాయని, 8597 ఎకరాలు ప్రభుత్వ భూమి,3400 ఎకరాలు ఫారెస్ట్ భూమి ఉందని, మొత్తం 16600 ఎకరాలు రెండు నెలల్లో సర్వే చేయడం జరిగిందని, గ్రామసభలు నిర్వహించి ప్రతి సర్వే నంబర్లో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించి తర్వాత గ్రామపంచాయతీలో జాబితాను ప్రదర్శించి వాటిపై ఏదైనా అభ్యంతరాలు వస్తే పరిష్కరించడం జరిగిందని, మిస్సింగ్ సర్వే నంబర్లను స్పష్టంగా రాయడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పివైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,తిరుమలగిరి(సాగర్) మాజీ ఎంపిపి భగవాన్ నాయక్ , తదితరులు, హాజరైయ్యారు.

## గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సయిజ్ శాఖల సంయుక్త దాడులు

### – ఐదుగురు అరెస్టు.. 26 లీటర్ల సారా స్వాధీనం

హుజూర్ నగర్ అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) సూర్యాపేట జిల్లా ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, ఎక్సైజ్ సూపరిండెంట్ లక్మ నాయక్ ఆధ్వర్యంలో హుజుర్ కు చెందిన బానోతు కాంతమ్మ మరియు తేజవత్ వెంకటమ్మ ల ఇంటి నుండి 8 లీటర్ల సారా, 400 లీటర్ల బెల్లం వాష్ ను స్వాధీన పరచుకుని వారి ఇరువురి పై కేస్ నమోదు





నగర్ నియోజకవర్గ మండలాల్లో పోలీసులు హుజుర్ నగర్, కోదాడ, డిటిఎఫ్ సూర్యాపేట ఎక్సయిజ్ సిబ్బంది కలిసి మేల్లచెరువు, చింతలపాలెం గరిడేపల్లి, నేరేడుచేర్ల, పాలకీడ్ మండలాల్లో నిర్వహించిన దాడులలో సారా స్వాధీనం చేసుకొని పలువురి ని అరెస్ట్ చేయడం జరిగింది.చింతలపాలెం మండలం ఎర్రకుంట తండా కు చెందిన బుక్యా వీరా ఇంటి నుండి 10 లీటర్ల సార, 150లీటర్ల బెల్లం వాష్ ను స్వాధీన పరచుకుని కేస్ నమోదు చేయడమైనది. మేల్లచెరువు మండలం లోని పలు తండాలలో 250 లీటర్ల బెల్లం వాష్ ను ధ్వంసం చేయడమైనది. గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా చేయడమైనది.నేరేడుచెర్ల మండలం బూర్గుల తండా కి చెందిన మాలోతు లక్మి ఇంటి నుండి 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తి పై కేస్ నమోదు చేయడమైనది.పాలకీడ్ మండలం కొత్త తండా కు చెందిన గుగులోతు బుజ్జి ఇంటి నుండి 5.5 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తి పై కేస్ నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమంలోఎక్సైజ్ ఎస్సైలు దివ్య,వెన్నెల,జగన్మోహన్ రెడ్డి సివిల్ ఎస్సైలు అంతి రెడ్డి, రవీందర్, నరేష్, లక్ష్మి నరసింహా, నాగయ్య, జయరాజ్ ధనుంజయ్, రవి, నాగమణి, బాలు, స్వాతి , నవీన్ లు పాల్గొన్నారు.

## గుండాలమండల పరిషత్ కార్యాలయంలో వెంకటస్వామి జయంతి ఉత్సవాలు

గుండాల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంల లో గడ్డం వెంకటస్వామి కాక జన్మదిన వేడుకలు అధికారికంగా నిర్వహించారు అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగ ఉపకార్య నిర్వాహకులు డి మల్లయ్య మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి కేంద్ర మంత్రిగా తెలంగాణ మలిదశ ఉద్యమ నేతగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి పేదల హృదయాల్లో కాకగా ముద్ర వేసుకున్నారు తెలంగాణ కోసం 1969లో ముషీరాబాద్ లో జైలు జీవితం గడిపి కార్మిక శాఖ మంత్రిగా ఇండ్లు లేని మురికి కాలువల వద్ద నివాసం ఉంటున్న నిరుపేదలకు వెంకటస్వామి అండదండలతో 80000 మందికి ఇల్లు మంజూరు చేయించి కట్టించిన ఘనత అతనికే దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అప్పిశెట్టి దేవేందర్, చేనేత సహకార సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య, గంగాపురం మాజీ సర్పంచ్ దార సైదులు, పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, విజయ, నూరుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం సుభిక్షంగా ఉంటుంది

- దేవి శరన్నవరాత్రులు ఆధ్యాత్మికతకు ప్రతీకలు
- చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి
- సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బండారు కవిత అమరేందర్ రెడ్డి

కోదాడ టౌన్, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి): ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం సుభిక్షంగా ఉంటుందని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవిత అమరేందర్ రెడ్డి





అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానానికి దాతగా నిలిచి అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ఆధ్యాత్మికతకు ప్రతీకలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని ముందస్తుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్న నయా నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, బండారు అమరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి నయా నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేల కొరిగిన వరిపంట... ఆందోళనలో రైతన్నలు



**బోధన్ రూరల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 05 :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిపంట ఇటీవల కురిసిన భారీ వర్షంతో వరిపైరు నేలకొరగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. గురువారం భారీగా కురిసిన వర్షంతో ధాన్యం గింజలు నేల కొరగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా వరి గింజలు నల్లబడి గిట్టుబాటు ధర తక్కువ పలుకుతుందని,ఇలాగే వర్షాలు పడితే పెట్టిన పెట్టుబడి రాకుండా నష్టం వాటిల్లే ప్రమాదం వుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కోసిన పంట అరబెట్టగానే వర్షం కురవడంతో దళారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు.దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు దళారులకు తడిసిన ధాన్యాన్ని అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు కన్నీరు,మున్నీరు అవుతున్నారు.గత ప్రభుత్వంలో కూడ పంట నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహాయం అందలేదని అన్నారు.గురువారం కురిసిన భారీ వర్షంవల్ల బోధన్,ఎడపల్లి,రెంజల్, వర్ని,కోటగిరి,మోస్రా, చందూర్ మండలాలలో కోసిన వరిపైరు తడిసి ముద్ద అయింది.

**మొదలైన వరికోతలు...**

బోధన్ నియోజకవర్గంలో వరి కోతలు మొదలైనప్పటి కీ వ్యవసాయ రహదారులు గుంతలమయం అయ్యాయని పలు గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు.పొలాలకు వెళ్లే మార్గాలు సరిగ్గా లేకపోవడంతో వడ్లతో వచ్చే లోడు ట్రాక్టర్లు ఎక్కడ నిలిచి పోతాయోనని ట్రాక్టర్ యజమానులు భయాందోళనకు గురవుతున్నారు.చేతికొచ్చిన పంట కోయలేక రైతులు సతమతమైతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వార వ్యవసాయ రహదారులకు మొరం వేయించి రైతులను ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కొరుతున్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా జి.వెంకటస్వామి జయంతి వేడుకలు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా జయంతి ఉత్సవాలు జరిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, పర్యవేక్షకుడు పవన్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్‌లో ఎమ్మెల్సీ పట్టభద్రుల వర్క్ షాప్



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 05 :-** బోధన్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్సీ పట్టభద్రులు,టీచర్ల ఎన్నికలలో సందర్భంగా నియోజకవర్గ బిజెపి నాయకులతో శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా పట్టబద్రుల ఎమ్మెల్సీ కన్వీనర్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, జిల్లా టీచర్ల ఎమ్మెల్సీ కన్వీనర్ హోండా ఆశన్న లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్టబద్రులు,టీచర్ల ఎన్నికల్లో ఎన్రోల్మెంట్ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ కన్వీనర్ మారోజు సుధాకర్ చారి, పట్టణ కన్వీనర్ మిర్జాపురం అరవింద్,రూరల్ కన్వీనర్ సుదర్శన్,సాలూరు మండల కన్వీనర్ ప్రకాష్,టీచర్ల ఎమ్మెల్సీ పట్టణ కన్వీనర్ పంబ మురళి,మండల కన్వీనర్ సుధాకర్,రంజాన్ మండల కన్వీనర్ రాజేందర్ సింగ్,సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్లతో అప్పుల పాలైన కుటుంబ సభ్యుల ఆత్మహత్య



**బోధన్(ఎడపల్లి),ప్రజా జ్యోతి,అక్టోబర్ 05 :-** ఆన్లైన్ బెట్టింగులతో అప్పుల పాలై అప్పులు తీర్చలేక ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లిలో చోటు చేసుకుంది.బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికీ చెందిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డేపల్లి గ్రామానికి చెందిన రంగమనేని సురేష్ ఆన్లైన్ బెట్టింగులకు బానిస అయ్యాడు. దీంతో ఆ కుటుంబం అప్పుల పాలయింది. అప్పులు తీర్చడానికి ఉన్న పొలాన్ని అమ్మివేసిన అప్పులు తీరకపోవడంతో మనస్థాపానికి గురైన సురేష్ ఆయన భార్య హేమలతతో పాటు కుమారుడు హరీష్ శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎడపల్లి పోలీసులు అంగడా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

* కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ 2024 టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని, ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సిరిసిల్ల ఒ.ఆర్.ఆర్. రోడ్డులో శనివారం రోజున జిల్లాకు చేరుకున్న సి. ఎం. కప్ కు స్వాగతం పలికారు, జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, గ్రామ స్థాయికి క్రీడలను తీసుకువెళ్ళడానికి రాష్ట్ర వ్యాప్తంగా సి. ఎం. కప్ ను గ్రామం, మండలం, జిల్లాల్లో వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుచున్నది. జిల్లాలో 48 కి.మీ. సాగుతుందని, ఒ.ఆర్.ఆర్. సిరిసిల్ల రోడ్ నుండి కామారెడ్డి బస్ స్టాండ్ వరకు 10 కి.మీ. రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 100 మంది క్రీడాకారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్.క్యాడేట్ లు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి.ఎస్. పి. రాజేశ్వర్ రావు, జిల్లా యువజన సంక్షేమ అధికారి జగన్నాథన్, మున్సిపల్ కమిషనర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ బాధితుల సమస్యలను పరిష్కరించండి



**రామారెడ్డి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బైరాన్ దేశం కు వెళ్లిన సందర్భంగా అక్కడ రామారెడ్డి (జిడబ్ల్యూఏసి) గల్ఫ్ మండల అధ్యక్షుడు బండ సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.గల్ఫ్ దేశాలలో ఉన్న సమస్యలు, ఎన్నారై హామీల కోసం మాట్లాడడం జరిగింది. గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న చాలామంది వలస కార్మికులు తెలిసి తెలవక చాల ఇబ్బందులు పడుతున్నారు. మీ యొక్క సమస్యపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గల్ఫ్ బాధితుల కష్టనష్టాలను ప్రస్తావించాలని,కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాట, గల్ఫ్ బాధితులకు ఎలాంటి పనులు జరగలేదని ఎన్ఆర్ఐ పాలసీ అనేది అమలు కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంసీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే గల్ఫ్ బాధితుల గురించి ప్రకటన విడుదల చేశారు. చనిపోయిన కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్గ్రేషియా అందిస్తామని జీవో విడుదల చేయడం జరిగింది. అలాగే గల్ఫ్ బాధితుల కోసం ఎన్నారై పాలసీ అమలు చేసి 500 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టాలని మా యొక్క గల్ఫ్ బాధితుల గొంతుకను అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు.

## వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎస్ సి ఈ ఆర్ ర్ టి డైరెక్టర్..



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్5 (ప్రజాజ్యోతి)** ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో 5వ రోజు జరుగుతున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ డైరెక్టర్ గాజర్ల రమేష్ సందర్శించారు. వెరిఫికేషన్ ప్రక్రియ, సెలక్షన్ కు సంబంధించి కొన్ని సూచనలు చేశారు.వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని మరియు సిబ్బంది ఆయన అభినందించారు. నిబంధనలకు అనుగుణంగా వెరిఫికేషన్ చేసి ఆన్లైన్లో వివరాలు పొందుపరచాలని సూచించారు. వెరిఫికేషన్ వేగంగా మరియు ఖచ్చితత్వంగా ఉండేలా జాగ్రత్త వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఫేక్ సర్టిఫికెట్లు సమర్పిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి శ్రీ రాజు అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ బలరాం, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణు గోపాల్, నాగవెందర్, వెంకట రమణా రావు,కృష్ణ చైతన్య, కార్యాలయ పర్యవేక్షకులు రాజేశ్వర రావు,భాస్కర్, వినయ్,రాఘవేంద్ర , పలువురు మండల విద్యాశాఖ అధికారులు రామ స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ఎస్ఐ పుష్ప రాజ్



**రాజంపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నవరాత్రులను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలను నిర్వహించే భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజంపేట ఎస్సై పుష్ప రాజ్, పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మలను నిమజ్జన సమయంలో వాగులు, వంకలు, కుంటలు చెరువులు, పరిసర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు చిన్న పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలన్నారు. దసరా సెలవులు కావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులకు వారి పిల్లలకు ఇక్కడ నీటి ఎద్దడి పరిస్థితులు తెలియవు కనుక వారి పట్ల ఒకింత జాగ్రత్త వహించడం మంచిదని ఎస్సై సూచించారు. దసరా ఉత్సవాలు నిర్వహించే కమిటీల ఆధ్వర్యంలో తగు జాగ్రత్తలతో ప్రభుత్వం సూచించిన నిమజ్జన ఘాట్ల వద్దనే నిమజ్జనం జరిగేలా చూసుకోవాలని తెలిపారు. 9రోజులు బతుకమ్మలు జరుపుకునే ఆడపడుచులకు ఎస్సై పుష్ప రాజ్, శుభాకాంక్షలు తెలిపారు.

# నిజామాబాద్ స్మార్ట్ సిటీకి కృషి చేస్తా

* నిజామాబాద్ లో కూడా త్వరలో హైడ్రా
* మీడియాతో చిట్ చాట్ లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ స్మార్ట్ సిటీకి కృషి చేస్తానని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఓ ప్రైవేట్ హోటల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో చిట్ చాట్ కార్యక్రమంలో జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పాత్రికేయుల సహకారం మరువలేనిదని, రాజకీయ నాయకులు గుర్తింపుకు కీలక పాత్ర పోషిస్తారన్నారు. జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలకు నా సహాయం తప్పకుండా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ కి కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలపై చిత్త శుద్ధి ఉందని అన్నారు. రుణమాఫీ విషయంలో హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాట్లాడడం సరి కాదని, మీరు పదేళ్లలో ఎంత ఇచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో ఎంత ఇచ్చిందో మీరే తెల్సుకోవాలని ఎద్దేవ చేశారు. నిజామాబాద్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు విషయంలో తప్పకుండా న్యాయం చేస్తానని, మీరు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని, మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇళ్ల పట్టాలు ఇచ్చేలా చొరవ చూపుతామన్నారు.మీడియా తనకు చాలా సపోర్టుగా నిలిచిందని ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పేపర్లో ఫోటో వస్తదో రాదో అని ఎదురు చూసేవాడిని అలాంటి సమయంలో నాకు సపోర్టుగా నిలిచిన జర్నలిస్టులను ఎప్పటికీ మరిచిపోనన్నారు. 106 సర్వే నంబర్ గంగస్తాన్ లో 14 ఎకరాలు ప్రభుత్వం స్థలం ఉందని జర్నలిస్టులు వివరించగా అది ప్రభుత్వ స్థలం అయితే మీకు అందించేలా చర్యలు చేపడతామన్నారు. నిజామాబాద్ లో కూడా త్వరలో హైడ్రా తీసుకొస్తామని అన్నారు. ప్రభుత్వ స్థలాలలో ఎక్కడైనా అక్రమ కట్టడాలు ఉంటే కూల్చి వేస్తామని వారు నా అన్నదమ్ములు బంధువులైన ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. మూసీనది విషయంలో ఇంతవరకు డీపీఆర్ రాలేదని, దాని రూపకల్పన ఇంకా జరగలేదని, బీ అర్ ఎస్, బిజెపిలు ఏవేవో ఊహించుకొని మాట్లాడుతున్నారన్నారు. మూసి ప్రక్షాళన చేస్తున్నామని అక్కడ కొంతమంది తెలియక ఇల్లు స్థలాలు కొనుక్కున్నారని వారికి డబుల్ బెడ్రూంలు ఇచ్చే ఆలోచనలో ఉన్నామని అన్నారు. స్పోర్ట్స్ అనేది చాలా అవసరం. నేను ఒక స్పోర్ట్స్ మాన్ గా నిజామాబాద్ స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతా అన్నారు. పాత కలెక్టర్ కార్యాలయాన్ని ఒక మంచి స్టేడియంగా తయారు చేస్తామని అన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు మరెన్నో పదవులు రానున్నాయని, జిల్లాలో చాలా మందికి ఇంకా పోస్టులు దక్కనున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాకు ఎయిర్ పోర్ట్ అవసరం ఉందని దాని విషయంలో చొరవ తీసుకుంటామన్నారు. మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నిజామాబాదుకు స్మార్ట్ సిటీ రావలసి ఉందని, అమృత్ వచ్చిందనీ వంద కోట్లు మాత్రమే వచ్చిందని, స్మార్ట్ స్వీటీ కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

## బోధన్ పట్టణ అభివృద్ధి కమిటీకి ఎన్నికల నోటిఫికేషన్ జారీ

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి, అక్టోబర్ 05 :-** మునుపెన్నడూ లేని విధంగా ఈసారి బోధన్ పట్టణ గ్రామాభివృద్ధి కమిటీ కి పోటీ తీవ్రతరం అయింది. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని 66 కులాల కుల పెద్దలు కూర్చొని ఏకాభిప్రాయంతో కమిటీని నిర్ణయించేవారు.ఈ మధ్యలో గ్రామాభివృద్ధి కమిటీలో రెండు వర్గాలుగా ఏర్పడ్డ వివిధ కుల సంఘాల నాయకులు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో పట్టణ గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నికలకు దారితీసింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులుగా నియమితులైన పోశెట్టి,శంకర్,ఎంబెల్లి శంకర్,అజయ్,సాయిలు ఎన్నికల నిర్వహణ కోసం శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా శనివారం నామినేషన్లను స్వీకరించారు.

గ్రామ అభివృద్ధి అధ్యక్ష పదవికి మూడు నామినేషన్లు రాగా ప్రధాన కార్యదర్శి ఉదయ్కు ఆరు కోశాధికారి పదవికి 7 ఉపాధ్యక్షుడు 5 కార్యదర్శి పదవికి 6 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.

## ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం



**రామారెడ్డి అక్టోబర్ 5( ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా ఎండి రావుఫ్ ని సన్మానించిన రామారెడ్డి రైతు సంఘం నాయకులు.ఈ కార్యక్రమం లో రైతు సంఘము నాయకులు బండి ప్రవీణ్, గాండ్ల నర్సింలు, గాండ్ల రాజయ్య, ఒంటరు ప్రతాప్ రెడ్డి, బండి ధర్మయ్య,ల్యాగల ప్రసాద్, కాంగ్రెస్ మండల నాయకులు తూర్పు రాజు, నామాల రవి,హర్షిత్ గౌడ్, షనవాజ్ పాల్గొనడం జరిగింది.

## బిక్కనూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం...



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్5 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,ఎంపీ సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ చేశారు.కామారెడ్డి నియోజకవర్గం శనివారం భిక్నూర్ మండలం గంజిలోని మార్కెట్ కమిటీ భవనం నందు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,ఎంపీ సురేష్ షెట్కర్ ఆధ్వర్యంలో భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పాత రాజు,వైస్ చైర్మన్ గా స్వామి ప్రమాణ స్వీకారం చేశారు వారితో పాటు భిక్నూర్, రాజంపేట, బీబీపేట్, దోమకొండ మండలాలకు చెందిన నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లగా ప్రమాణ స్వీకారం చేశారు.

## వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా నివాళులు...



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్5 (ప్రజాజ్యోతి)** స్వాతంత్ర్య సమర యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర పోషించారని, వివిధ హోదాలలో ప్రజలకు సరియగు పాలన అందించినారని, కార్మికుల హక్కుల కోసం ఆయన కృష చేసినారని అన్నారు. నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, డిసి ఆర్బి డిఎస్పి మదన్లాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషకాహార లోపం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**రాజంపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి, పేర్కొన్నారు. ఆరేపల్లి, ఆరేపల్లి తండా గ్రామాలలోని శనివారం అంగన్వాడి కేంద్రంలో పోషకాహార లోపం కలిగిన సుమారు 25 మంది పిల్లలను పరీక్షించారు. అనంతరం వారి యొక్క బరువును, ఎత్తును పరీక్షించి వారి యొక్క తల్లి దండ్రులకు తగు సూచనలు చేశారు. అనంతరం పిల్లలకు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగీత , సూపర్వైజర్ గంగామణి, ఏఎన్ఎం యాదమ్మ,రజిత, అంగన్వాడీ టీచర్ స్వరూప, చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ దీవెనలతో అందరూ చల్లగా ఉండాలి

* నాగులగారి రాజేష్ గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** ఆదిశక్తి పరాశక్తి అయిన దుర్గా భవాని మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని నాగుల గారి మౌనిక రాజేష్ గౌడ్ దంపతులు కోరారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో దుర్గా మాత విగ్రహాన్ని ప్రతిష్టించడం అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని అలాగే దేదీప్యమానంగా గ్రామమంతా వెలసిల్లాలని ఆయన కోరుకున్నారు. శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని యువకుడు రాజేష్ గౌడ్ విగ్రహాన్ని బహుకరించారు. దీంతో గ్రామ యువకులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమంలో పాల్గొని మాత కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, నవీన్ యాదవ్, సతీష్, నవీన్ కుమార్, వడ్ల ప్రభాకర్ చంద్రశేఖర్ సత్యం పండరి మహేందర్ చిన్న మహిపాల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మేస్త్రీలకు శ్రీ సిమెంట్‌పై అవగాహన



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 5** మండల కేంద్రంలోని శ్రీ సిమెంట్ కంపెనీ డీలర్ భూమయ్య షాపు వద్ద శుక్రవారం రాత్రి కంపెనీవారు భవన నిర్మాణ కార్మికులకు శ్రీ సిమెంట్ వాడకంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇంచార్జ్ టెక్నికల్ ఆఫీసర్ మాట్లాడుతూ నాణ్యతలో శ్రీ సిమెంట్ ఎక్కువగా పేరు పొందడం జరుగుతుందన్నారు భవనాలు నిర్మించేటప్పుడు కాంక్రీటు సిమెంటు ఇసుక ఎంత పరిమాణంలో వాడాలో భవన నిర్మాణ కార్మికులకు కులం కుశంగా తెలియజేశారు.శ్రీ సిమెంట్ వాడడం వలన బస్తాలు కొనుగోలు జరగడం పట్ల వచ్చేటటువంటి బహుమతుల గూర్చి తెలియజేశారు అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న భావన నిర్మాణ కార్మికులకు శ్రీ సిమెంట్ కంపెనీ వారు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎం నాగరాజు అబ్దుల్ రెహమాన్ డీలర్ భూమయ్య భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లిని విమర్శించే స్థాయి ప్రతాప్ రెడ్డికి లేదు

*కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గుప్తా



**జగదేవపూర్,అక్టోబర్05(ప్రజాజ్యోతి)** మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డికి లేదని కాం గ్రెస్ పార్టీ తిగుల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గు ప్తా అన్నారు. శనివారం ఆయన జగదేవపూర్ లో మాట్లాడుతూ పూట కో పార్టీ మార్చే ప్రతాప్ రెడ్డి మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి కాదని చెప్పారు. మైనంపల్లి హన్మంతరావు ప్రజల పక్షాన ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని తెలిపారు. ప్రజా నేతగా పేరు ప్రతిష్ఠ గు ర్తింపు పొందిన మైనంపల్లి హన్మంతరావుపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని చెప్పారు. ప్రతాప్ రెడ్డి ఇప్పటి వరకు ప్రజల ఓట్లతో గెలిచిన దాఖలాలు లేవని, అలాంటి ప్రతాప్ రెడ్డి ఓట్లతో ప్రజా ప్రతినిధిగా పనిచేసిన మైనంపల్లి హన్మంతరావును విమర్శించడం సరైంది కాదన్నారు. ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఓటమి కావడం ఖాయమన్నారు. జిల్లాలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసు కురావడానికి మైనంపల్లి హన్మంతరావు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో జిల్లాలో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని ఎద్దేవా చేశారు.

# ఘనంగా స్వాతీ నక్షత్ర ఉత్సవం



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది నరసింహ స్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రో జున ప్రతినెలా పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరుగుతుంది..అందులో భాగంగా పుల్లూరు బండపై ముందుగా స్వయంభూ నరసింహ స్వామి మూర్తికి దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగా చార్య, పొడిచేటి రామకృష్ణమా చార్య, విజయ్, జయంత్ సాయి, కలకుంట్ల నచికేత ల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవకళష అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహ హోమం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పుల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతిరెడ్డి, ఒగ్గు మురళి.. గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ వంశ పారంపర్య అర్చకుడు కలకుంట్ల రంగాచారి మాట్లాడుతూ ప్రతి నెలా చివరి వారం లో స్వాతి నక్షత్ర ఉత్సవం జరుగుతుందని తెలిపారు. అభిషేకం, నరసింహ హోమం లో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చునని తెలిపారు.

# జనని సీడ్స్ ఆకాష్ బిజీ టు సీడ్స్ పత్తి పంటను క్షేత్ర ప్రదర్శన చేసిన రైతులు



* జననీ సీడ్స్, ఆకాష్ బిజీ టు పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు
* జనని సీడ్స్ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు

**రాయపోల్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి:** రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని జననీ సీడ్స్ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు శనివారం రోజు రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో మంగిడిపల్లి బెస్త వెంకటేష్ అనే రైతు చేను లో జననీ సీడ్స్ వారి ఆకాష్ బిజీ 2 పత్తి విత్తనాన్ని రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ యొక్క పత్తి క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల నుంచి సుమారు 450 నుంచి 500 మంది రైతులకుపైగా తరలివచ్చి ఆకాష్ బిజి 2 పత్తి విత్తనాన్ని సందర్శించారు. ఆకాష్ బిజి 2 ఇంతటీ వర్షాభావ పరిస్థితులను త ట్టుకొని చాలా బాగుందని రైతుల హర్షం వ్యక్తం చేశారు. ఆకాష్ ఏ పుగా పెరగడంతో అధికంగా పక్క కొమ్మలు వచ్చి కాపు దగ్గర దగ్గరగా కాయల లావుగా ఉన్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కంపెనీ జోనల్ మేనేజర్ పిఎస్ కోటేశ్వరరావు పాల్గొని రైతులకు ఆకాష్ బిజి 2 ప్రత్తి విత్తనంపై అవగాహన కల్పించారు .బెట్ట పరిస్థితిలోనూ.పచ్చదోమ తెల్ల దోమ నుంచి తట్టుకుంటుంది అని ఆయన రైతులకు వివరించారు గింజ శాతం ఎక్కువ ఉండి ప్రత్తి బరువు ఎక్కువ బరువు వస్తుందని, ప్రత్తి తీయడానికి బాగా సులువు ఉంటుంది ఆయన రైతులకు వివరించారు. అలాగే సాగుచేసిన రైతు మాట్లాడుతూ ఇందటి ఏడాది ఐదు ఎకరాల పొలంలో ఆకాష్ బిజి2 పత్తి విత్తనం సాగు చేయగా ఎకరాకు 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, ఈ ఏడాది 7:20 ఎకరాలలో పత్తి సాగు చేయగా చేను ఏపుగా పెరిగి అధిక కొమ్మలు కలిగి ప్రస్తుతము 80 నుంచి 90 వరకు కాయలు ఉన్నట్లు 20 క్వింటాళ్ల కు పైగా దిగుబడి వస్తుందని గట్టిగా నమ్ముతున్నానని ఇంత మంచి విత్తనాలు ఇచ్చిన జననీ సీడ్స్ యాజమాన్యంతో పాటు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వాసా శంకర్ రావు, డిస్ట్రిబ్యూటర్ శివశంకరి ఫర్టిలైజర్స్ ప్రొపరేటర్ గల్వ జీవన్ రెడ్డి,కంపెనీ ఏరియా మేనేజర్ నీరుడి కనకయ్య, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 9న జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేయడమే అవుతుందని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పెర్క పర్శా రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం డ్రాతి కృష్ణ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్ మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సిద్దిపేట జిల్లా జిల్లా కార్యవర్గ సమావేశం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రీ పోతుల లక్ష్మన్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగల పట్ల సిఎం రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే,ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని మండి పడ్డారు. మాల నాయకుల బ్లాక్ మెయిల్ కు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టులన్ని మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని ధ్వజమెత్తారు. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు , నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రేవంత్ రెడ్డి వైఖరిని నిర సిస్తూ ఈ నెల 9 న జిల్లా కేంద్రం లో ఉన్న అంబేద్కర్ విగ్ర హం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయాల వరకు నల్ల జెండా లతో భారీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కాపల్లి రాజు, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సుంచు రమేష్, నాయకులు మరాటి సంతోష్, బింగి పవన్ కళ్యాణ్, శ్రీహరి సింధు, సుందరగిరి భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగద్‌పై కఠిన చర్యలు తీసుకోండి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** మానవాళికి చివరి మెసెంజర్ అయినా మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా జమయితే ఉలేమాయే హింద్ సంస్థ ఆధ్వర్యంలో ఏసీపీ మధు కు ఫిర్యాదు అందజేశారు. అనంతరం సంస్థ జిల్లా అధ్యక్షుడు ముఫ్టి అబ్దుల్ సలాం ఖాస్మి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న భారత దేశంలో మత విద్వేషాలను రెచ్చ గొట్టే విధంగా మొత్తం మానవాళికి ప్రవక్త అయినా మొహమ్మద్ ప్రవక్త పై యతినంద్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న దేశంలో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్దతి కాదాన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా మత విద్వేషాలు రెచ్చగొడుతున్న నీచులపై కఠిన చర్యలు తీసుకోవలని సూచించారు. ముస్లిం సమాజానికి మొహమ్మద్ ప్రవక్త మార్గనిర్దేశకులని ఆయనను విమర్శిస్తే సాహించేది లేదన్నారు. కార్యక్రమం లో సంస్థ సభ్యులు జావీద్, మాజీద్, రహీం,తదితరులు పాల్గొన్నారు.

# మరికొద్ది గంటల్లో కుమారుని పెళ్లి,అంతలోనే విషాదం

-రోడ్డు ప్రమాదంలో తండ్రి మహ్మద్ ఖాసీం మృతి

**తొగుట అక్టోబర్05( ప్రజా జ్యోతి ):** మరికొద్ది గంటల్లో కుమారుని పెళ్లి.. ఇంతలోనే రోడ్డు ప్రమాదం రూపంలో తండ్రి మృత్యువాత పడగా, పెళ్లి బాజాలు మొగాల్సిన ఇంట్లో చావు మేళాలు వినాల్సిన విషాద సంఘటన రాయపోల్ మండలంలోని మంతూర్ లో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కనిపిస్తే చాలు ప్రేమ ఆప్యాయత లతో మాట్లాడే మనసున్న మారాజు రాయపోల్ మండలం మంతూర్ కు చెందిన మాజీ వి అర్ ఏ మహ్మద్ ఖాసీం చిన్న కుమారుడు నిజాముద్దీన్ పెళ్లి శనివారం ఉండగా, పెళ్లి కార్యక్రమం లో భాగంగా మరో కుమారుడు వసియొద్దీన్, భార్య సాహెరా తో కలిసి గజ్వేల్ నుండి కారు లో తిరిగి వొస్తుండగా తెల్లవారు జామున వెంకట్రావుపేట శివారులో అదుపు తప్పి చెట్టుకు డీ కొట్టడం తో ఖాశిం అక్కడికక్కడే మరణించగా, అతని భార్య సాహెరా, కుమారుడు వసింకుకు తీవ్ర గాయాలయ్యాయి..పెళ్లి బాజా మోగాల్సిన ఇంట్లో చావు మేళం మ్రోగడం తో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది..అందరి తలలో నాలుకగా మెదిలే ఖాసీం అకాల మరణం పట్ల గ్రామస్తులు విషాధానికి లోనయ్యారు. ఆయన అకాల మరణం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీ డా : వంటేరు యాదవ రెడ్డిలు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కొన్ని గంటల్లో కుమారుని పెళ్లి సంతోషం లో ఉండాల్సిన తండ్రి అకాల రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబలించడం బాధాకరమన్నా రు..పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ గొర్రె వెంకట్రాంరెడ్డి, తొగుట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాం రెడ్డి, నాయకులు పాల రవీందర్ గౌడ్, పర్వేజ్, నర్సింలు, సంతోష్, నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.



# పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ జల హరికృష్ణ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న పల్లపు నాగరాజు కి 50వే ల రూపాయల ఎల్ఓసి అందజేశారు.ఈ కార్యక్రమం లో అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి గ్రామ నాయకులు బొల్లు నరేష్ మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్వీర్, బుచ్చెల్లి రవి పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బాలాజీ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసినఏడిఏ మల్లయ్య

**రాయపోల్ అక్టోబర్ 05 ప్రజా జ్యోతి:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బాలాజీ రైతు సేవ కేంద్రంను దుబ్బాక డివిజన్ ఎ.డి.ఎ.కాంపాటిమల్లయ్య తనికీ చేశారు. శనివారం ఫర్టిలైజర్ లోని పురుగు మందుల పాపు తనిఖీ చేసి డీలర్ లకు పలు సూచనలు చేశారు. డీలర్ రైతులకు విధిగా బిల్లు, రశీదు ఇవ్వాలని తెలిపారు. విత్తనముల, పురుగు మందుల ఎరువుల స్టాక్ రిజిష్టర్ విధిగా మెయింటెన్ చేయాలని తెలిపారు. కాలం చెల్లన మందులను రైతులకు విక్రయించిన్నట్లయితే అటువంటి డిలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనములను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ సంతోష్ కుమార్, డీలర్ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ విషయంలో సిఎం రేవంత్ రెడ్డి మాట మార్చారు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బయ్యారం ఇస్తారి, దెబ్బేట శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా నియామకాలు చేపడతామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వర్గీకరణకు వ్యతిరేకంగా అడుగులు వేయడం ఏమిటని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు ఏమైనా అడ్డంకులు ఉంటే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట తప్పాడు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు రాజకీయ ఆర్థిక సామాజికంగా తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ నెల 9న ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, కనకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:**ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి అన్నారు . మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం జిల్లా కేంద్రంలో బిఆర్టియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం లో భాగంగా శనివారం బతుకమ్మ ఆడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ మంజుల రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం పాల్గొని ఆశ వర్కర్లకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశా వర్కర్లకు నెలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లపై ప్రభుత్వం చేస్తున్న పని ఒత్తిడిని పూర్తిగా తగ్గించాలని ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బి ఆర్ టి యు నాయకులు మంచే నర్సింలు, పిండి అరవింద్,శోభన్, బండారి నర్సింలు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చిన సిఎంఆర్ఎఫ్

**కొమురవెల్లి, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి)** సిఎంఆర్ఎఫ్ బాధిత నిరుపేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. కొమురవెల్లి మండలం లెనిన్ నగర్ గ్రామానికి చెందిన ములుగు నర్సింహులు మంజూరైన రూ. 7500/-వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం వచ్చేలా కృషి చేసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చెందర్, దాసరి నర్సింహులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

* మూడవరోజు అన్నపూర్ణ దేవి కి ప్రత్యేక పూజలు



**రాయపోల్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అన్నపూర్ణాదేవి కి పండితులు వెంకటేశ్వర శర్మ ఉత్సవాల్లో బాగంగా మూడవ రోజు శనివారం అమ్మవారు అన్నపూర్ణ దేవి మాత అమ్మవారిగా అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు అందిపూర్ రాజు గౌడ్ రమ్య దంపతులు ఘనంగా దుర్గామాత దేవికి పూజలను నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి దీక్ష ను తీసుకున్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకుంటున్నారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం



**మర్కూక్ అక్టోబర్ 05(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మూడవ రోజు పూజలో బోయిని కృష్ణ, సావిత్రి ,బోయిని రాజు,జ్యోతి దంపతులు శ్రీ లక్ష్మీనరసింహ ఎలక్ట్రికల్ హార్డ్వేర్ వారు పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నం మల్లారెడ్డి మృతి బాధాకరం

-సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి



**తొగుట అక్టోబర్ 05( ప్రజాజ్యోతి):** మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎన్నం మాల్లారెడ్డి (90) అనారోగ్యం తో మరణించడం చాలా బాధాకరమని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గా,సొసైటీ చైర్మన్గా గ్రామానికి ఎన్నో సేవలను అందించారని గుర్తు చేశారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు.ఈసందర్బంగా ఆయన మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిలివేరి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ చైర్మన్‌ను కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**అక్టోబర్ అక్టోబర్05 (ప్రజా జ్యోతి ):** శనివారం రోజున హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అధిక రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేశారని. నూతన ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రోత్సాహం అందించాలని. వారికి సంబంధిత నిధులు మంజూరు చేయాలని. నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమల నిర్మాణానికి కోసం నిధుల మంజూరు చేయాలని కోరగా. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి.తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చక్రధర్ గౌడ్

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ చైర్మన్, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని చక్రదర్ గౌడ్ ఈ సందర్భంగా చక్రదర్ గౌడ్ మాట్లాడుతూ పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

## రైతు ధర్నాలో పాల్గొన్న పరిగి బిఆర్ఎస్ నాయకులు

పరిగి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు గ్రామంలో రైతు ధర్నా సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ భాస్కర్, సీనియర్ నాయకులు సయ్యద్పల్లి వెంకటయ్య, మాణిక్యం, కౌన్సిలర్లు జేఎసి రవికుమార్, మీర్ తాహెర్ అలీ, మీదిగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జి వెంకటస్వామీ సేవలు చిరస్మరణీయం

### –జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి): స్వర్గీయ గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) 95 వ జయంతి కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ , స్థానిక సంస్థ లు సుదీర్ , ట్రైనీ కలెక్టర్





ఉమా హారతి గార్లతో కలిసి ఆయన చిత్రా పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర, మంత్రిగా ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, పేద, బడుగు బలహీనర్గాలకు అందరికీ సేవలందించారనీ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, డిపి ఆర్ ఓ చెన్నమ్మ, ఎస్సి కార్పొరేషన్ బాబు మోజెష్, ఏ ఓ పర్వీన్ కాతూన్, , కలెక్టరేట్ సిబ్బంది జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంతపద్మనాభ మహిళా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

పరిగి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణ కేంద్రంలోని మైసమ్మ టెంపుల్ ఆవరణలో శ్రీ అనంత పద్మనాభ స్వామి మహిళా ముదిరాజ్ సంఘం, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులు భాగ్య లక్ష్మి, పార్వతమ్మ, అనంతమ్మ, బాలమణి, నాగమణి, పద్మమ్మ, లక్ష్మి, సునీత,



జయశ్రీ, సుజాత, లావణ్య, మంజుల, సువర్ణ,లహరి,విజయ లక్ష్మి, రాములమ్మ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు తాండాలకు బీటీ రోడ్ పనులు ప్రారంభం

బొంరాస్ పేట్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి: బొంరాస్ పేట్ మండల పరిధిలోని బుర్రి తండ గ్రామపంచాయతీలోని భోజన గడ్డ తండా, మైసమ్మ గడ్డ తండా లకు జాతీయ రహదారి 163 నుండి రెండు తండాలకు గాను శనివారం రోజు బీటీ రోడ్డు పనులు ప్రారంభం కొరకు పూజ కార్యక్రమం నిర్వహించడం రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రస్తావించినట్లుగా బొమ్రాస్పేట్ మండలంలోని అనేక గిరిజన తండాలకు నేటికీ



రవాణా సౌకర్యం లేక అనేక గిరిజనుల తాండలు నేటికి అభివృద్ధికి నోచుకో లేవని ప్రస్తావించిన విషయం తెలిసిందే, తండాలకు రోడ్లు మంజూరు కావడంతో స్థానిక ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నుండి భోజన గడ్డ తాండా 1.3 కి.మీ విస్తీర్ణం కు 1 కోటి , జాతీయ రహదారి నుండి మైసమ్మ గడ్డ తండా 1కి.మీ విస్తీర్ణం కు 90 లక్షల రూపాయలతో బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ రాకేష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్, నర్సింలు, రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వెంకట స్వామికి ఎస్పీ కార్యాలయంలో నివాళులు

వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):
కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి, ఆర్ ఐ డేవిడ్, డీపీవో సిబ్బందితో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా ప్రజలకు ఆదర్శ పాలన అందించి గడ్డం వెంకటస్వామి చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన సంకల్పం, పట్టుదల, ప్రజల పట్ల ఆయనకున్న అనురాగం అందరికీ ఆదర్శప్రాయమని, నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప , ఎస్సై లు ఆర్ఎస్ఐ లు, డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఊళ్ళ మధ్యలో ఫార్మ కంపెనీ వద్దు: ఎంపీ డీకే అరుణ

బొంరాస్ పేట్ అక్టోబర్ 5 ప్రజాజ్యోతి:
దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్ ,పోలేపల్లి, పులిచర్ల కుంట తండా, రోటి బండ తండా, లాగచర్లా తండా కు చెందిన ఫార్మా బాధితులకు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ తన మద్దతును, సంఘీభావం తెలిపారు. పోలేపల్లి లోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని దర్శించుకుని ఫార్మ బాధితులకు హకీంపేట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొనే సంఘీభావం తెలుపుతూ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ఫార్మా కంపెనీలకు తాము వ్యతిరేకం కాదు కానీ ప్రజలు జీవించి ప్రాంతాలలో, చాలా గ్రామాల మధ్యలో ఫార్మ కంపెనీ ఏర్పాటు చేయడంతో రాబోయే తరాలకు ఎంతో ముప్పు వాటిల్లుతుందని దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రామాలు లేని చోట ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, అడవి ప్రాంతాలకు దగ్గరలో ఏర్పాటు చేయాలని, నిరుపేద మధ్యతరగతి రైతులను అగం చేయొద్దని , రేవంత్ రెడ్డిని నమ్మి ఎమ్మెల్యేగా చేసి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, తమకు చీమ కుట్టకుండా చూసుకుంటాడని నమ్మి ఓట్లు వేశామని రైతులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫార్మా కంపెనీ వల్ల ఫార్మా బాధితులైన రైతులకే నష్టం వాటిల్లదు, చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములలో వ్యవసాయం ఇంకా పండక అనేకమంది రైతుల జీవితాలు ఆగమయితాయని తెలిపారు. ఎన్నికల సమయంలో అమ్ములు కానీ ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను హైడ్రా పేరుతో తప్పుదో



పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు పడగాకుల శ్రీనివాస్, పొన్నం చంద్రహొటి బాబాయ్ నాయుడు, మండల అధ్యక్షులు నరసింహులు, ఎక్స్ వైస్ ఎంపీపీ స్రావన్ గౌడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వికాస్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### – పూలనే భగవంతుడిగా పూజించే గొప్ప సంస్కృతి మనది
### – కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):
భగవంతుడినీ అందరూ పూలతో పూజిస్థే, పూలనే భగవంతుడి గా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని వికాస్ జూనియర్



కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అన్నారు. వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నాడు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు.
కళాశాల డైరెక్టర్ ఉమారాణి, కళాశాల పూర్వ విధ్యార్థి, తెలంగాణ ఉద్యమ గాయని భాగ్య, కళాశాల అధ్యాపకురాళ్లు వరలక్ష్మి, వనిత, కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసినారు. ఈ బతుకమ్మ సంబరాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళలకు, కళాకారులకు స్ఫూర్తిని నింపి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తు న రగిలించి రాష్ట్ర సాదనకు దోహదం చేసిందన్నారు. ఎంగిలు బతుకమ్మ తో ప్రారంభమై సద్దుల బతుకమ్మ తో ముగిసే తొమ్మిది



రోజుల పండుగ తెలంగాణ మహిళలకు ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఉద్యమం కారణంగా ఈ పండుగ ప్రపంచ వ్యాప్తంగా ఉండే తెలంగాణ ప్రజలు జరుపుకొనే గొప్ప పండుగగా ఖ్యాతి గడించిందన్నారు. కళాశాలలో ప్రతి సంవత్సరం ఈ పండుగను నిర్వహిస్తూ విద్యార్థినులకు తెలంగాణ సంస్కృతిని, ఉద్యమ నేపథ్యాన్ని తెలియ జేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, శ్రీనివాస్, కృష్ణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సింధూ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

### – సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం నవరాత్రి ఉత్సవాలు
### – ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళా రెడ్డి

తాండూర్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలను



గుర్తుచేస్తుందని ఆర్.బి.ఓ.ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళా రెడ్డి పేర్కొన్నారు . శనివారం రోజు తాండూర్ పట్టణంలోని సింధూ మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువు సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండటం కూడ ఎంతో అవసరమన్నారు. కళాశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది. తీరొక్క పూలతో









ఏర్పాటు చేసిన అందమైన బతుకమ్మలను ఎంపిక చేసి అట్టి విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఎన్నో పూలను సేకరించి పూలను పేరుస్తూ అందమైన బతుకమ్మలను పొందుపరచడం కూడా ఎంతో కళాత్మకమైనదని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రంగారావు, ప్రిన్సిపల్ , కౌన్సిలర్ విజయా దేవి, కళాశాల అధ్యాపక బృందం , విద్యార్థులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహ కల్ప వైద్య శిబిరానికి అనూహ్య స్పందన: రాజు శెట్టి కురుమ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాజు శెట్టి కురుమ ఆధ్వర్యంలో



మిదాని గ్రూప్స్ సహకారంతో శేరిలింగంపల్లిలోని రాజీవ్ గృహ కల్ప లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు శెట్టి కురుమ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ప్రజలు తమ జీవన శైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే సగం రోగాలు వాటంతట అవే నయమవుతాయని చెప్పారు.ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు.ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు.తన వంతు సామాజిక బాధ్యతగా శేరిలింగంపల్లిలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు,ఇకపై కూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు,ఈ శిబిరంలో ఉచిత బీపీ,షుగర్,ఈసీజీ,బీఎంఐ టెస్టులు పరీక్షలతో పాటు వైద్య సలహాలు, మందులు పంపిణీ చేసినట్లు రాజు శెట్టి కురుమ పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం ప్రారంభమైన వైద్య శిబిరం మధ్యాహ్నం తర్వాత కూడా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు రాజు గృహకల్ప పాపిరెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న రంగాల్లోని ప్రభావశీలురుకు సత్కారం

### – ఘనంగా తెలంగాణ ఐకాన్ అవార్డుల వేడుక
### – ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, బ్లాగర్లు, ఇతరులకు అవార్డుల అందజేత

శేరిలింగంపల్లి,అక్టోబరు 05 (ప్రజాజ్యోతి):
విభిన్న రంగాల్లోని ప్రభావశీలురుకు తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐకాన్ అవార్డులతో సత్కరించారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల వేడుకను శనివారం హైదరాబాదులోని టీ హబ్లో నిర్వహించారు. ఈ వేడుకలో ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, బ్లాగర్లు, ఎంటర్ప్రెన్యూర్స్, ఫిల్మ్, మ్యూజిక్, టెలివిజన్, ఆర్ట్స్, లైఫ్స్టైల్ తదితర విభిన్న రంగాల్లోని వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐఆర్సీఎస్ తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా చేతుల మీదుగా అందజేశారు. ఇది రెండో ఎడిషన్. ఈ సందర్భంగా గ్లోబల్ బ్లాగర్స్ కమ్యూనిటీ, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీ వ్యవస్థాపకుడు అబ్దుల్ ముయిద్ మాట్లాడుతూ తెలంగాణ ఐకాన్ అవార్డులు ప్రతిభను గుర్తించడానికి మాత్రమే కాదని, వినోద పరిశ్రమను ఒకచోట చేర్చే వేదిక అన్నారు. ఇది సృజనాత్మకతకు ఇచ్చే గౌరవం అన్నారు.ఈ ఈవెంట్కు వెడ్డింగ్ కలెక్షన్ జువెలరీ దారక్షా పర్వీన్ టైటిల్ స్పాన్సర్గా వ్యవహరించారు. ఇతర స్పాన్సర్లుగా గెలాక్సీ ఆప్టికల్స్, జర్మన్టెన్ హాస్పిటల్, సెలబ్రిటీ డెంటిస్ట్రీ, హైక్లూస్ (యువర్ పార్టనర్ ఇన్ డిజిటల్ గ్రోత్), సాడియా హైదరాబాదీ జ్యూయలరీ, ఎంహెచ్ వైట్నింగ్ క్రీమ్, ఫ్రైడ్ రీజెన్సీ, బ్లూ టైలర్ పిరమిడ్ ఐటీ సొల్యూషన్స్





ఉన్నాయి. సపోర్ట్ పార్టనర్గా వై మేరీ సింథియా, మిస్ ఇండియా గార్డియన్స్ 2024 ఉంది. విజిట్రాన్ ఫ్యాషన్ లైఫ్స్టైల్ ఎంటర్టైన్మెంట్ నుంచి ఎంఆర్ నజీమ్ షేక్ స్పాన్సర్గా వ్యవహరించారు.ఈ అవార్డుల వేడుకలో నిర్వహించిన వినోద కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా తెలంగాణ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ జనాబ్ తారిఖ్ అన్సారీ, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త జనాబ్ మొహమ్మద్ ఖలీకర్ రెహమాన్, బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీదేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

సంగారెడ్డి అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):
రాయికోడ్ లో వెలసిన శ్రీ ముమ్మాదేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడవరోజు అలంకరణ అమ్మవారు శ్రీ గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా సందీప్ జోషి పంతులు ఆధ్వర్యంలో అమ్మవారిని స్వర్ణ పంచముఖాలు, బంగారు అభయ హస్తాలు, పచ్చల హారం, కంటాభరణా అలంకారణలతో దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, మహా హారతి ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మంగళగూడలో బిజెపి సభ్యత్వాల నమోదు

కేశంపేట అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి):
కేశంపేట మండల పరిధిలోని మంగళ గూడ గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్టు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రొల్ల రఘురాములు గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి



పార్టీకి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంచి స్పందన వస్తుందని అన్నారు యువత సభ్యత్వ నమోదు కొరకు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి సహాయం ఇంచార్జి కొట్టం అశోక్ రెడ్డి బూత్ అధ్యక్షులు పల్లపు ఆంజనేయులు మండల కార్యదర్శి కొట్టం విజయ్ కుమార్ రెడ్డి కొట్టం జైపాల్ రెడ్డి లక్మాల పవన్ కళ్యాణ్ మొగుళ్ల చిన్నయ్య బట్టు వంశీ శేఖర్ శివ కాశి తో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాసంగి సాగుకు శనగ విత్తనాలు సిద్ధం

సంగారెడ్డి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)
మండల కేంద్రమైన రాయికోడ్ లోని మన గ్రోమోర్ సెంటర్ లో యాసంగి సీజన్ కు గాను రైతులకు శనగ విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని ఏవో సరిక శనివారం తెలిపారు. ఒక బస్తా 25 కిలోలు, జెజి11 రకం రూ.2,250



రూపాయల ఉందని, మండలంలోని కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకొని సెంటర్ కు వెళ్లాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దేవి నవరాత్రి వేడుకల్లో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ మాత అవతారంలో, విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారిని శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బ్లాక్ సి, తారానగర్,పలు అమ్మవారి మండపాలను సందర్శించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్



రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..3వ రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా దర్శనమిస్తారని తెలిపారు.ఆ తల్లి ఆసిస్సులు ప్రజలందరిపై ఉండాలని,సుఖసంతోషాలతో వెదజిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, గోపాల్ యాదవ్, తారానగర్ దుర్గా మాత ఉత్సవ కమిటీ రాంచందర్, భరత్, సాయి, శాంతి భూషణ్, నగేష్ రెడ్డి, రంగనాథ్, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.శ్రీరామ్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త, గౌరవ సలహాదారులు నర్సింహా చార్యులు, టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,రంజిత్ సాగర్, బాలగౌడ్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన రవిసింగ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5(ప్రజా జ్యోతి ):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని ఒక మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన "బిఆర్ టియు రాష్ట్ర కార్మిక



నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్", ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని నా వంతు నేను కృషి చేశానని, అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఖనిలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

### వైభవంగా చండీ హెూమం

గోదావరిఖని , అక్టోబర్ 5(ప్రజాజ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దేవి శరన్నవరాత్రులు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ ప్రాంతంలో వివిధ ఏరియాలలో ఏర్పాటు చేసిన మండపాలలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారం లో దర్శనమిచ్చారు.ఈ మండపాలలో శనివారం ఆయా




మండపాల కమిటీల ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు, హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు .స్థానిక తిలక్ నగర్ వాటర్ ట్యాంక్ వద్దగల గణపతి,దుర్గ ఉత్సవ కమిటీ మండపంలో కమిటీ గౌరవ అధ్యక్షులు దామోదర శర్మ నేతృత్వంలో అర్చకులు సీతారామ శాస్త్రి, భార్గవ్,రాకేష్ వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా చండీ హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి శ్రీనివాస్,కమిటీ ప్రతినిధులు అంబాల సమ్మయ్య,గడవేన సదానందం,రామగిరి లింగయ్య,నారాయణ,మంథని లక్ష్మణ్, మొండయ్య, కొమురయ్య, శంకర్ రావు,అంజయ్య, సునీత,సంధ్య,సుజాత,వరలక్ష్మి పాల్గొన్నారు.

## బిజెపి కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ నియామకం

### కన్వీనర్‌గా నియమితులైన నిరంజన్ రావు

ప్రజాజ్యోతి,అక్టోబర్ 5,కరీంనగర్ బ్యూరో: భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ ఏర్పాటయింది. కన్వీనర్ గా బొందుగులపటి నిరంజన్ రావు, జెయింట్ కన్వీనర్ లుగా ఏరబాటి శశికాంత్, జనుమంచి విజయ్ కుమార్ శర్మ లు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన విడుదల చేశారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హెూమ్ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వారు నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. బిజెపి ధార్మిక సెల్ కు నూతనంగా నియమితులైన బాధ్యులు మాట్లాడుతూ బిజెపి ధార్మిక సెల్ ను జిల్లావ్యాప్తంగా



బలోపేతం చేయడానికి తగిన కృషి చేస్తామన్నారు. ధార్మిక, ధర్మ రక్షణ కోసం ఏర్పాటైన ఇట్టి సెల్ ఆధ్వర్యంలో తగిన క కార్యక్రమాలు చేపట్టి ముందు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి ధార్మిక సెల్ బాధ్యులుగా తమ నియామకానికి సహకరించిన బిజెపి శ్రేణులు అందరికీ , ముఖ్యంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

వీణవంక, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి): వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి



మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు అని తంగేడు గునుగు బంతి రంగురంగుల తీరక్క పువ్వులతో బతుకమ్మను అందంగా తయారుచేసి తొమ్మిది రోజులు ఆడపడుచులు అందరూ పిల్లాపాపలతో ఎంతో ఆనందంగా జరుపుకుంటారు.ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ప్రకృతిలో లభించే పువ్వులతో బతుకమ్మను పేర్చి పూజించే పండుగ ఇది ప్రకృతికి బతుకమ్మ పండుగకి ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలిపారు.సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ.బతుకమ్మ సంబరాలలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ సత్తుపిండి పల్లి పొడి నువ్వుల పొడి మొదలగు మిఠాయిలు పంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే రాజిరెడ్డి,లైబ్రేరియన్,ఎన్ రామ్మోహన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్,అధ్యాపకులు సిహెచ్ భాస్కర్ కత్తెరసాల,కే శోభన్ బాబు,ఏ జయపాల్ రెడ్డి,కల్పన,పి సుమలత కరుణ స్వప్న శైలజ అధ్యాపకేతర సిబ్బంది జమీల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## జువ్వాడి భవన్ లో ఘనంగా కాక జయంతి వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 05 ప్రజాజ్యోతి: తెలంగాణ పోరాటయోధుడు మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీమాజీ సభ్యుడు కాక వెంకట స్వామి జీవితం నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా వెంకటస్వామి ఫోటోకు పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు, చిట్యాలలక్ష్మీనారాయణ, కటకం దివాకర్, దశరథం మేకల నరసయ్య, ఎండి రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) గారి 95వ జయంతిని పురస్కరించుకొని



సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు.తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో కృషి జరిపారని చెప్పారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని సైతం ఎదిరించి తెలంగాణ కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం వెంకటస్వామి చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. అందుకే ఆయన రాజకీయ వారసులుగా అటు వివేక్



వెంకటస్వామి, వినోద్ లను ఎమ్మెల్యేలుగా, మరోవైపు మనుమడు వంశీకృష్ణ గారిని ఎంపీగా ప్రజలు గెలిపించారని తెలిపారు. వారి గెలుపే వెంకటస్వామి కి నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అభివర్ణించారు. బడుగు వర్గాలను బాగు చేయాలన్న వెంకటస్వామి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం కాక గారి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పెద్దపల్లి మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కాక వెంకటస్వామి అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 05 ప్రజాజ్యోతి బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఇల్లు లేని నిరుపేదలకు గూడును చూపించిన దళిత నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వెంకటస్వామి చిత్రపటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకట స్వామి గూడు లేని నిరుపేదల కోసం వారి గూడు కోసం పోరాడి, గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరే గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారన్నారు. కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, జీవితాంతం పోరాటం చేసిన మహెూన్నతమైన వ్యక్తి వెంకటస్వామి అన్నారు. ఆయన ఐదుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కి ఎంతో పేరు తెచ్చారు.ఆయన ఏ పదవి చేపట్టిన ఏ పదవికైనా వన్నె తెచ్చారని అన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత వెంకట స్వామికి దక్కుతుందన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ కాకా పిలుచుకునే వారని, ఆయనను ఎంతగానో గౌరవించే వారిని అన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలువురికి పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బలిజ పద్మా , మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గంధం గంగాధర్, బద్ది సుజాత మురళి ,సంఘ రాష్ట్ర నాయకులు , ఉయ్యాల నరసయ్య, బలిజ



రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ , పసుల రాంప్రసాద్, సిరికొండ (పోతారం) రాములు, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, గురు మంతుల నారాయణ, మారంపల్లి నరసయ్య, బలిజ శివ ప్రసాద్, పలువురు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను చాటిన చిట్టాపూర్ యువత

- డీఎస్సీలో ఇద్దరు ఉపాధ్యాయులు అవ్వడం గర్వకారణం
- ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని
- ముగ్గురుని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

మల్లాపూర్ అక్టోబర్ 05,ప్రజాజ్యోతి : ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాలలో మల్లాపూర్ మండలంలోని



చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నాగరాజు,నరేందర్ లు ప్రతిభను చాటడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఎస్ జి టి జిల్లా ప్రథమ స్థాయి లో నిలిచిన నాగరాజుకి, అలాగే స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లా ద్వితీయ స్థాయిలో నిలిచిన నరేందర్ కి, ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన బద్దం రశ్మిత కి చిట్టాపూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పల్లెల్లో నుండే ఆణిముత్యాలు బయటకు వస్తారని, నేటి యువతరానికి వీరు స్ఫూర్తి ప్రదాతగా ఉంటారని, వీరి కృషి పట్టుదలే వారి విజయానికి నాందిగా వారి తల్లిదండ్రుల కలలు నెరవేర్చి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చరాని,చిట్టాపూర్ గ్రామానికి ఇదొక నూతన అధ్యయనం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అశోక్, ఫాక్స్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ సాయికుమార్, నర్సారెడ్డి కొత్తపల్లి రాజేందర్, రాజారెడ్డి, విష్ణువర్ధన్, లింగారెడ్డి, శేఖర్, అంజిరాజ్, ప్రణయ్, రంజిత్, ఇత్తడి రాజు, భీమారం రవి, హనుమాన్లు, అంజిరెడ్డి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ మరమ్మతుకు కృషిచేసిన అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

సుల్తానాబాద్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ కళాశాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి త్రాగునీరు అందించిన పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ . ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకుల తాగునీటి సమస్య గురించి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందిస్తూ వెంటనే వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి శనివారం ప్రారంభించి, త్రాగునీరు అందించారు . వ్యయ ప్రయాసాలకు ఓర్చి విద్యార్థులకు జీవాధారమైన చక్కటి నీటిని సమకూర్చి విద్యార్థుల పట్ల అవ్యాజమైన ప్రేమను కనబరిచిన ఆదర్శ అధికారికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రామచంద్రారెడ్డి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఎస్ జి ఎఫ్ టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పెద్ది పార్థును అడిషనల్ కలెక్టర్ అభినందించారు. అనంతరం బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభించి ఆటపాటలు, కోలాటాలులతో ఆడిఆడబిడ్డలకు సంతోషాన్ని, ఉత్సాహాన్ని అందించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు

### గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం: మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు

జమ్మికుంట, అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీ




వెంకటస్వామి (కాకా) చేసిన సేవలు మరువ లేనివని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఏం డి అయాజ్ అన్నారు. శనివారం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి వారు ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత బడుగు బలహీన అనుగారి న వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: అన్నదానం చేసిన గుర్రాల లావణ్య మల్లేశం

సుల్తానాబాద్, అక్టోబర్ 5( ప్రజా జ్యోతి): దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం లావణ్య కోరారు. శనివారం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పూసాల శివాజీ నగర్ లో దుర్గామాత విగ్రహాన్ని గుర్రాల మల్లేశం లావణ్య దంపతు ఏర్పాటు చేశారు. మూడవ రోజు అయిన అన్నపూర్ణాదేవి అవతారంలో భాగంగా గుర్రాల మల్లేశం లావణ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల లావణ్య మల్లేశం మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో



ఉండాలని దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నట్లు ప్రతి ఒక్కరు భాగస్వామ్య అమ్మవారి కి పాత్రులు కాగలరని గుర్రాల మల్లేశం లావణ్య సూచించారు. ఈ కార్యక్రమంలో కంకణాల సతీష్ పోచవేని రవి భూత గడ్డ కనకయ్య చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు కంకణాల శ్రీకాంత్ ఉస్థేం వినయ్ విజయ్ రాజకుమార్ హరీష్ కనకయ్య తో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరుణోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

కోరుట్ల అక్టోబర్ 05 ప్రజాజ్యోతి : కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్ల యందు






బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీ భవాని ఆధ్వర్యంలో ఉపన్యాసకులు మరియు విద్యార్థినిలునృత్యాలతో అలరించి బతుకమ్మ సంబరాలను అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, డైరెక్టర్ కొత్త రాజు, సీనియర్ ఉపన్యాసకులు బట్టు హరికృష్ణ , లావణ్య, భాగ్యలక్ష్మి, పవిత్ర, మరియు ఉపన్యాసక బృందం పాల్గొన్నారు.

## చాణక్య డిగ్రీ కళాశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ పాటలతో అలరించిన విద్యార్థినీలు

జమ్మికుంట, అక్టోబర్5( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ మహిళలకు అతి ఇష్టమైన పండుగ బతుకమ్మ



అని, బతుకమ్మను తీరు తీరు పువ్వులతో అలంకరించి, నైవేద్యం పెట్టి కొలుస్తారని అని అన్నారు.. ఆడపడుచులు తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలు వండి బతుకమ్మకు సమర్పించి, వివిధ రకాల బతుకమ్మ పాటలతో కొలుస్తారని తెలిపారు.. కళాశాలలో ప్రతి పండుగ విశిష్టత విద్యార్థులకు తెలియజేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ ,సతీష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్షలు

జమ్మికుంట,అక్టోబర్5( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా



వైద్యాధికారి ఆదేశాల మేరకు జమ్మికుంట మండల పరిధిలో గల వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కంటి పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాలలో నిర్వహించామని డాక్టర్ సంధ్యారాణి తెలిపినారు. ప్రతి నిత్యం గ్రామాలలో పారిశుధ్య పనులు చేస్తున్న క్రమంలో కార్మికుల కంటిలోకి దుమ్ము దులి పడి కంటి సమస్యలు ఏర్పడుతున్న క్రమంలో వారికి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులకు కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాటరాక్ట్, కంటి పొరల సమస్యలు ఉన్న వాళ్లకు ఆపరేషన్ కి రెఫర్ చేసినట్లు తెలిపారు... ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, పారామెడికల్ అప్తాల్ మిక్ ఆఫీసర్ జెలెందర్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, పంచాయతీ కార్యదర్శి రాము రాజశ్రీధర్ ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, మణి, మల్లేశ్వరి ఆశాకార్యకర్తలు,వివిధ గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు..

## ఉత్సాహంగా క్రీడా పోటీలు

రామగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) : రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %ండ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా



ప్రారంభంయ్యాయి. ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ పోటీలను నిర్వహించాగా రామగుండం-3 ఏరియా డిస్పెన్సరి మెడికల్ సూపర్ఇండెంట్ డాక్టర్.కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పండుగకు ఊర్లకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

ఇల్లందు, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి:



దసరా పండుగకు ఊర్లకు వెళ్లేవారు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చినట్లయితే ఎలాంటి దొంగతనాలు, నేరాలు జరగకుండా రాత్రి సమయాలలో ఆయా ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. పట్టణ, మండల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. 87126 82069, 8712682070, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు.

## వైద్యశాల ఏర్పాటు సంతోషకరం

ఇల్లందు, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి:

ఏజెన్సీ ప్రాంతానికి కేంద్రమైన ఇల్లందు ప్రాంతంలో సకల సౌకర్యాలతో వైద్యశాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా వైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సమస్యలతో ఇబ్బందులు పడేవారు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి





వస్తుందన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తక్కువ ఖర్చుతో వైద్యం చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇల్లందులోనే వైద్యం చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డిసిహెచ్ఎస్ డా. రవి బాబు, వార్డు కౌన్సిలర్లు సయ్యద్ అజామ్, యలమందల వీణ, సామాల మాధవి, వైద్యులు డా. హర్షవర్ధన్, డా. రవి తేజస్వి, డా. మాధురి, డా. సింధు, డా. రామ్ నివాస్, డా. బన్నీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు సాంబ మూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిట్టిబాబు, ధనుంజయ్, మున్నా, ఎస్.కె. జానీ, ముద్రగడ వంశీ, అవునూరి మధు, కె. సారయ్య, దేవరకొండ శంకర్, ఐత శ్రావణ్ కుమార్, మహిళ కాంగ్రెస్ నేతలు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో అలరించిన పాల్వంచ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమం

పాల్వంచ, అక్టోబర్ 05, ప్రజాజ్యోతి :

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ మండల పరిధి జగన్నాథపురం, కేశవాపురం గ్రామాల మధ్య కొలువై ఉన్న కనకదుర్గ (పెద్దమ్మతల్లి) దేవాలయ ప్రాంగణంలో గల కళావేదికపై తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం







సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పాల్వంచ పట్టణానికి చెందిన కళాకారులు తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాకాల పాటి రోశయ్య చౌదరి మైసభ దుర్యోధనుడిగా ఏకపాత్రాభినయం, రావణబ్రహ్మ గా దామోదర్ రావు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరునిగా రామ్మోహన్ రెడ్డి, నారదునిగా న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, వీరబ్రహ్మేంద్ర చరిత్ర నాటకంలో పోతులూరయ్య పాత్ర ఎస్.కె.మాబ్, భక్తునిగా శ్రీపాద సత్యనారాయణ పాత్రలు పోషించి భక్తులను ఎంతగానో అలరించారు. అనంతరం "రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా" పాటకు అభినయించి షేక్ బాషా అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమానికి నందిగామ కు చెందిన తూర్లపాటి వెంకటేశ్వరరావు సంగీత సారథ్యం వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యం.డి.మంజూర్, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు, పూర్ణ టి స్టాల్ నిర్వాహకుడు మంగళగిరి పూర్ణ, కళాకారులు గాంధీ, మోహన్, కాల్వ విజయ్, సాయి మౌలా, గోవర్ధన్, బండి ఎల్లారావు, నంది వీరభద్రం, ఎస్.కె.రసూల్, ఎస్కే మీరా, పెద్దమ్మ తల్లి దేవాలయం కార్యాలయ సిబ్బంది, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్ల రెంట్ బకాయి వసూళ్లకు బాధ్యులేవరూ..!

## రూ. 50 లక్షలు పేరుకుపోయిన బకాయిలు

### కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు...!

- -క్వార్టర్లను సంస్థకు అప్పగించిన వైనం
- -ఏళ్ల తరబడి ఉన్న వారి రెంట్ ఎవరూ కట్టెనో...!
- -క్వార్టర్లను స్వాధీనం చేసుకున్న సమయంలో రెంట్ క్లియర్ చేయించరా..?
- -నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు...!
- -వారు ఆ క్వార్టర్లను కిరాయిలకు ఇస్తున్న వైనం
- -అనర్హత క్వార్టర్ల లెక్క తేల్చరూ..!
- -క్వార్టర్ల కేటాయింపు వెనుక మతలబు ఏమిటో
- -అధికారులు జర దృష్టి సాధించరూ...!



సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికులకు సింగరేణి క్వార్టర్లను కేటాయించడం సర్వసాధారణం. కానీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం క్వార్టర్ల కేటాయింపు పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుందని చెప్పొచ్చు. ఇలా ఇప్పుడు ముబ్బడిగా క్వార్టర్లను కేటాయించడం వల్ల రూ. లక్షల్లో రెంట్ ల రూపంలో బకాయిలు పేరుకుపోయి వసూవులు కష్టతరమయ్యే పరిస్థితి నెలకొంది. అసలు కాంట్రాక్టు ఉద్యోగులకు ఏ ప్రాతిపదికన క్వార్టర్లను కేటాయించారు అర్థంకాని ప్రశ్నగానే మిగిలిపోయింది. ఇలా ఇష్టానుసారంగా క్వార్టర్ల కేటాయింపు వల్ల ఇల్లందు ఏరియాలో సుమారుగా రూ. 50 లక్షల వరకు రెంట్ బకాయిలు పెరిగిపోయాయి. ఇప్పుడు ఆ రెంట్ బకాయిల వసూళ్లకు బాధ్యులేవరో తెలియాల్సి ఉంది.

ఇల్లందు, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి:

సంస్థలో పదుల సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించగా ఏళ్ల తరబడి ఉండి ఈ మధ్యకాలంలో ఒకరిద్దరు ఆ క్వార్టర్లను సంస్థకు అప్పగించినట్లు సమాచారం. అధికారులైన క్వార్టర్స్ ను స్వాధీనం చేసుకునే సమయంలో ఆ క్వార్టర్లకు సంబంధించిన రెంటు బకాయి ఎంత ఉందో అంత చెల్లించిన తర్వాతనే స్వాధీనం చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరించారోనన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అంతేకాకుండా ఒక నెల.. రెండు నెలలు రెంట్ చెల్లించకపోతే నోటీసులు ఇచ్చి అయినా స్పందించని పక్షంలో విద్యుత్, నీటి సరఫరా బందు చేసే అధికారులు ఏళ్ల తరబడి ఎందుకు పట్టించుకోలేదో అర్థం కాని పరిస్థితి. ప్రస్తుతం ఆ క్వార్టర్స్ అప్పగించడంతో వాటిపై ఉన్న రెంట్ బకాయిలు ఎవరు చెల్లిస్తారో తెలియాల్సి



ఉంది. అసలు నిబంధనలను భేఖాతర్ చేస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడమే కాకుండా రూ. లక్షల్లో రెంట్ బకాయిలను సైతం వదిలివేయడం వెనుక మర్మమేమిటని, ఎవరి ప్రయోజనాల కోసం ఇలా వ్యవహరిస్తున్నారని కార్మికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అదికాక క్వార్టర్లలో వారైనా ఉన్నారా అంటే పొరపాటే.. దర్జాగా ఆ క్వార్టర్లను బయట వ్యక్తులకు కిరాయిలకు ఇస్తూ నెల నెల రెంట్ తీసుకోవడం జరుగుతుందనేది పక్కా సమాచారం. కానీ ఆ తీసుకున్న కిరాయిని సంస్థకు చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారనేది వాస్తవం. ఇలా ఇల్లందు ఏరియా వ్యాప్తంగా పదుల సంఖ్యలో అనర్హత వాటర్ లకు సంబంధించిన లెక్క తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరీ ముఖ్యంగా అనరులకు క్వార్టర్ల కేటాయింపు వెనుక మతలబు ఏమిటో అర్థంకాని పరిస్థితి. ఇలా సంస్థ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయింపు విషయంపై అధికారులు చొరవ చూపి సమగ్ర విచారణ జరిపితే మరెన్నో నిజాలు బహిర్గతం అవుతాయి అనేది వాస్తవం. అంతేకాకుండా సింగరేణి క్వార్టర్లలో ఉండి వాటిని సంస్థకు అప్పగించిన వారు సైతం ప్రస్తుతం ఏదో ఒక విభాగంలో పని చేస్తూ ఉన్నందున వారెవరో తెలుసుకొని ఆయా క్వార్టర్ల పై పేరుకుపోయిన రెంట్ బకాయిలను వసూలు చేసేలా చూడాలని, లేనియెడల మరింత బకాయిలు పెరిగిపోయే ప్రమాదం లేకపోలేదని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.

## చంద్రుగొండ మండలం లో రెండు కోట్ల 15 లక్షలకు శంకుస్థాపనలు

### దత్తత గ్రామం మహమ్మద్ నగర్ కు మహర్దశ

### మాట ఇస్తే మడమ తిప్పను: ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ ,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి:

మాట ఇస్తే మడమ తప్పను... మాట ఇచ్చానంటే పని పూర్తి అవ్వాల్సిందే ...తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే వరకు నిద్రపోను. అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ



శాసనసభ్యులుగా ఎన్నికైన నాటినుండి నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా పనిచేస్తూ ఎమ్మెల్యే అంటే జారే అనే విధంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు.

శనివారం చంద్రుగొండ మండలంలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇటీవల తిప్పనపల్లి పంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామని దత్తత గ్రామంగా తీసుకుని ఆ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి వారం రోజులు కాకముందే ఒక కోటి 85 లక్షల రూపాయలతో ఆ గ్రామంలో డ్రైనేజీలు ఏర్పాటు సీసీ రోడ్ల నిర్మాణం కల్వర్టు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. మహమ్మద్ నగర్ కు వేంచేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అందరి మాదిరిగా ఏదో మాట ఇచ్చారు అనుకున్న గాని ఈ విధంగా వారం తిరక్క ముందే పనులు ప్రారంభిస్తారని కలలో కూడా అనుకోలేదని గ్రామస్తులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. తొలుత మద్దుకూరు గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అన్నారం తండా గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటుండి తన మనసులో నియోజకవర్గాన్ని



అభివృద్ధి బాట పట్టించాలని తనతో పని చేస్తున్నానని దానికి అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారంతో నిధులను మంజూరు చేయించుకుంటూ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రూ 500 కే గ్యాస్ తదితర పథకాలు అమలు చేస్తూ వాటన్నిటిని ప్రజలకు అందజేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ పి ఆర్ డి ఈ సైదులు రెడ్డి పి ఆర్ ఏ ఈ లు శ్రీనివాసరావు శ్రీనివాస్ సూపర్వైజర్ సుజాత కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, దారం గోవింద్ రెడ్డి, నల్లమోతు వెంకటరమణ ,ఉప్పతల ఏడుకొండలు, తుమ్మలపల్లి సురేష్, ధరావత్ రామారావు, లంక విజయలక్ష్మి, ధరావత్ పార్వతి ,సయ్యద్ అన్వర్, ఆలకుంట రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అమలు చేయాలి

పాల్వంచ, అక్టోబర్ 05, ప్రజాజ్యోతి :

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అమలు చేయాలని, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దని భారత కార్మిక సంఘాల






సమాఖ్య(ఐ ఎఫ్ టి యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధి నటరాజ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డును తీసుకొని సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10లక్షలు, సహజ మరణానికి 5లక్షలు, వివాహ కానుక లక్ష రూపాయలు, ప్రసవించిన వారికి 50వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల వయసు దాటిన కార్మికులకు పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరాకుల నరసింహారావు, జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, ఎర్రం శ్రీనివాస్, కొప్పుల నరసింహారావు, భాస్కర్, రాజేష్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన జియం

ఇల్లందు, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్





అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రీజినల్ స్థాయి ఫుట్ బాల్ ( మణుగూరు, ఇల్లందు ఏరియా ) క్రీడా పోటీలను ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దారుడ్యానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉద్యోగులు తమ రోజువారి విధులలో భాగంగా ప్రతిరోజు 30 నిమిషాల పాటు తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడల వల్ల క్రీడాకారులకు ఒక క్రమశిక్షణ ఏర్పడుతుందని, ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా క్రీడలను నిర్వహిస్తుందని, యువ ఉద్యోగులు క్రీడలపై మక్కువ చూపి క్రీడలలో రాణించి ఇల్లందు ఏరియాకు మంచి పేరును తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, క్రీడల గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త రమేష్ సింగ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

ఇల్లందు, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి:



మాజీ కేంద్ర మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏరియా జియం జాన్ ఆనంద్ గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ వెంకటస్వామి చురుకైన ట్రేడ్ యూనియన్ వాది అని పేర్కొన్నారు. 1961 నుండి 1964 వరకు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించారని, ఆ కాలంలోనే బిఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీని పబ్లిక్ ఎడ్యుకేషన్ సొసైటీగా మార్చారని తెలిపారు. గడ్డం వెంకటస్వామి నేషనల్ హట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా సుమారు 75 వేల గుడిసె వాసులకు వసతి కల్పించారని, తద్వారా వారిని గుడిసెల వెంకటస్వామి అని బిరుదును సంపాదించారని పేర్కొన్నారు. అదేవిధంగా వెంకటస్వామి కేంద్ర కార్మిక, పునరావాస శాఖ డిప్యూటీ మంత్రిగా, జౌళి, కార్మిక శాఖ మంత్రిగా కూడా పనిచేశారన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని, సింగరేణికి కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సింగరేణి ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేశారని పేర్కొన్నారు. పెన్షన్ స్కీం అమలు చేయడం చేయడానికి కృషి చేశారని, 2004 సంవత్సరంలో సింగరేణి బిఐఎఫ్ఆర్ నుండి బయటికి తీసుకురావడానికి సంస్థకు ఉన్న అప్పులను రద్దు చేయడానికి కృషి చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డీజీఎం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అధికారులు దిలీప్ కుమార్, ధనుంజయ రెడ్డి, మహేష్, అంజి రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్‌లో స్వచ్ఛ్ భారత్ మిషన్

మల్కాజ్గిరి(ప్రజాజ్యోతి):
భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ్ భారత్ మిషన్ ఆరంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భము గా శనివారం గౌతమ్ నగర్ డివిజన్



బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్ ముదిరాజ్, గణ, బాలసుబ్రమణ్యం, ప్రకాష్, రాజేష్ తదితరులు స్వచ్ఛ్ భారత్ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అందుబాటులో సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్, శుభశ్రీ సిల్క్

హైదరాబాద్,అక్టోబర్5(ప్రజాజ్యోతి) :
మహానగర ప్రజలకు అందుబాటులోకి వచ్చేసిన సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్. వైభవంగా, సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ తోపాటు శుభశ్రీ సిల్క్ ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ లభించే సరికొత్త డిజైన్లు వెరైటీలూ



శారీస్ చాలా డిఫ్రెంట్ గా ఉన్నాయని వేరెక్కడా లభించవని, సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ , శుభశ్రీ సిల్క్ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతి చోటా అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలతో నెంబర్1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని, మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే బంగారు ఆభరణాలు ఎంపిక చేయడంలోగాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామనడంలో తమకు అపారమైన నమ్మకముందని తెలిపారు. ప్రారంభోత్సవ, దసరా దీపావళి వేడుకల సందర్భంగా బంగారు ఆభరణాలపై మజూరీ లేదు, తరుగులో 26% తగ్గింపు డైమండ్ క్యారెట్ పై రూ.10,000తగ్గింపు, సిల్వర్ ఆర్టికల్స్ పై మజూరీ, తరుగు లేదు ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## శ్రీ మంజు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి 2వ బ్రాంచ్

### మోతీనగర్, కళ్యాణ్ నగర్ లో ఘనంగా ప్రారంభం

ఎర్రగడ్డ,అక్టోబర్5(ప్రజాజ్యోతి) :
హైదరాబాద్ లోని మోతీనగర్ కళ్యాణ్ నగర్ యందు అత్యాధునిక సదుపాయాలతో అన్ని రకాల వైద్య సదుపాయాలతో శనివారం శ్రీమంజు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి రెండవ బ్రాంచ్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బంది



24/7 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గైనకాలజీ, ఇన్ఫర్టిలిటీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, నియోనేటర్, పీడియాట్రిక్స్, జనరల్ ఫలరీ సదుపాయలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా అందరికీ అందుబాటులో వైద్య బృంధం ఉంటుందని ఆసుపత్రుల మెనెజింగ్ డైరెక్టర్ పురాలశెట్టి డాక్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో డైరెక్టర్ డాక మెడికల్ సూపరి డెంట్ డాక్టర్ అడితే అబిర్, ఆర్థిటిమ్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సరిత, డాక్టర్ అశ్విన అతిథులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్‌సమ్మాన్ నిధుల విడుదల

మొదటిపేజీ తరువాయి..
కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు–సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు.



నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్–మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్మవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావ్ మహరాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్ – కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## రక్తమోడిన మావోల కంచుకోట..

మొదటిపేజీ తరువాయి..
భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో 13 మంది మహిళలు, 18 మంది పురుషులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై బస్తర్ రేంజ్ ఐసీ సుందర్రాజ్, నారాయణపూర్, దంతెవాడ జిల్లా ఎస్పీలు ప్రభాత్ కుమార్, గౌరవ్రాయ్ శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెందూర్, తులతులి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమైన సమాచారంతో 18 మంది పురుషులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై బస్తర్ రేంజ్ ఐసీ సుందర్రాజ్, నారాయణపూర్, దంతెవాడ జిల్లా ఎస్పీలు ప్రభాత్ కుమార్,గౌరవ్రాయ్ శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెందూర్, తులతులి ఆటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమైన సమాచారంతోభద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయని, ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ఈ కాల్పుల్లో 31 మంది మృతిచెందగా 18 మంది పురుషులు 13 మంది మహిళలు ఉన్నారని ఇందులో డీకే, ఎస్కెటీ సభ్యురాలు నీతి అలియాస్ ఉర్మిళ ఉందని, ఈమె తలపై రూ.8 లక్షల రివార్డు ఉందని అన్నారు. మరో అగ్రనాయకుడు దక్షిణ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు కమలేష్ను గుర్తించడం జరిగిందని అన్నారు. ఈఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో భారీ ఎత్తున ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని తెలిపారు. ఎల్ఎమ్‌జీ రైఫిల్, ఏకే 47 రైఫిల్స్ 4,ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ 6, ఇన్సాస్ రైఫిల్స్ 6, 303 రైఫిల్స్ 2, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్ కౌంటర్లో ఇప్పటి వరకు గుర్తించిన మావోయిస్టు మృతదేహాల వివరాలు .. తాలసీ (డీకే ఎస్సీడీ సభ్యుడు), సురేష్ సలామ్ (డీవీసీఎం సభ్యుడు), మడకం మీనా (డీవీసీఎం సభ్యులు), పీఎల్జీఏ 6వ బెటాలియన్ కంపెనీకు చెందిన అర్జున్, అందమైన, బుద్రాం, సుక్కు, స్లవర్స్, బసంతి, కొర్ని, జమ్లాలు ఉండగా, ఏరియా కమిటీ సభ్యులు సోహన్, రాందర్, సక్లో అలియాస్ విజయ్, జమాలి ఉన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన 16మందిపై రూ.1.3కోట్ల రివార్డు ఉందని, మరో 15 మంది మావోయిస్టుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. తూర్పు డివిజన్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఇష్టభౌగోళిక పరిస్థితులను ఎదుర్కొంటూ భద్రతా బలగాలు మావోయిస్టులపై పట్టుసాధించాయని ఆయన



పేర్కొన్నారు. గడిచిన 9 నెలల కాలంలో తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్కు చెందిన పలువురు మావోయిస్టులు మృతిచెందినట్లు, ఇప్పటి వరకు వివిధ ఎన్కౌంటర్లలో 158 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, 706 మందిని అరెస్టు చేశామని, మరో 733 మంది నక్సలైట్లు లొంగిపోయారని ఐజీ సుందర్రాజ్ తెలిపారు. అందులో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకు చెందిన జోగన్న, రంధర్, రూపేష్, స్టేట్ కమిటీకు చెందిన కమాండర్సాగర్, డివిజన్ కమిటీకు చెందిన శంకర్రావు, జగదీష్, ఉన్నారని, వీరు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిగా, మహారాష్ట్రకు చెందిన ఏసీఎం సభ్యురాలుసంగీత, అలియాస్ సన్నీ, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఏసీఎం సభ్యురాలు లక్ష్మి,వెల్లడించారు. అనంతరం నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు చెందిన ఏరియా కమిటీ సభ్యురాలు రజిత ఉన్నట్లు ఆయన 2024లో మావోయిస్టులపై చేపట్టిన యాంటీ ఆపరేషన్లో ఇప్పటి వరకు 44 మంది మృతిచెందగా 29 మందిని అరెస్టు చేశామని, మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారని అన్నారు.

## హాకీ ఇండియా లీగ్‌లోకి హైదరాబాద్ టూఫాన్స్ ఎంట్రీ

- ఇది రిసొల్యూట్ స్పోర్ట్స్ యాజమాన్యానికి గర్వకారణం
- రిజల్యూట్ స్పోర్ట్స్ డైరెక్టర్ అలోక్ సంఘీ

హైదరాబాద్,అక్టోబర్5(ప్రజాజ్యోతి) :




ఈ ఏడాది చివరలో ప్రారంభం కానున్న హాకీ ఇండియా లీగ్‌లోని ఎనిమిది ఫ్రాంచైజీలలో రిసొల్యూట్ స్పోర్ట్స్ యాజమాన్యంలోని హైదరాబాద్ టూఫాన్స్ ఒకటని రిజల్యూట్ స్పోర్ట్స్ డైరెక్టర్ అలోక్ సంఘీ తెలిపారు. ఈ ఫ్రాంచైజీ హాకీ ఇండియా లీగ్‌లో ఒక భాగంగా ఉంటుందన్నారు. హాకీ ఇండియా లీగ్‌లో భాగమైనందుకు సంతోషిస్తున్నామని అన్నారు. హాకీ మన దేశ జాతీయ క్రీడ అన్నారు. 1972 తర్వాత మొదటిసారిగా టోక్యో, ప్యారిస్‌లలో భారతదేశం బ్యాక్‌టు బ్యాక్ ఒలింపిక్ పతకాలను గెలుచుకోవడంతో, భారతదేశంలో హాకీ దాని అద్భుతమైన గతానికి తిరిగి వస్తోందని నమ్ముతున్నామని అన్నారు. ఈ క్రీడ దీర్ఘకాలిక వృద్ధిని సృష్టించడంలో భారతీయ హాకీ ఇప్పుడు తదుపరి అడుగు వేయడానికి సిద్ధంగా ఉందన్నారు. యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు హెచ్ఐఎల్ మరో అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఇటీవల సంవత్సరాలలో రిజల్యూట్ స్పోర్ట్స్ ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో పోటీ పడిందన్నారు. ఢిల్లీ టూఫాన్స్‌తో మునుపటి సీజన్‌లో రెండవ స్థానంలో నిలిచిందన్నారు. ప్రైమ్ వాలీబాల్ లీగ్‌తో మా మొదటి సీజన్ ప్రారంభ సీజన్‌లోనే ఫైనల్స్‌కు చేరుకోవడంలో విజయవంతమయ్యామని తెలిపారు. ఈ ఆలోచనను హాకీ ఇండియా లీగ్‌లోకి తీసుకువెళ్లాలని ఆశిస్తున్నామన్నారు. హైదరాబాద్ టూఫాన్స్‌తో మా ప్రారంభ సీజన్‌లో మరింత మెరుగ్గా వెళ్లాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. హాకీ ఇండియా లీగ్ భారతదేశ ప్రధాన దేశీయ పోటీ అన్నారు. ఇందులో ప్రపంచ స్థాయి ఆటగాళ్ళు, కోచ్‌లు పాల్గొంటారని అన్నారు.

## నేత్రపర్వంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..



తొలిసారిగా తెచ్చిన చిలకలతో చేసిన మాలలు, కిరీటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయంలోని రంగనాయకుల మండపంలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు వేద మంత్రోచ్ఛారణ మధ్య స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలలతో వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. వేడుకలో మొదట విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం జరిగింది. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్ద జీయ్యంగార్, తిరుమల చిన్న జీయ్యంగార్లు పఠించారు. వేడుకలో ఏలకులు, వట్టి వేరు, బాదం, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, చందనం, నల్ల ద్రాక్ష, రోజ్ పెటల్స్. తులసి దండలు స్వామి అమ్మవార్లకు అలంకరించారు. టీటీడీ గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. దాదాపు టన్ను సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్, పండ్లు, లతలతో వేదికను శోభాయమానంగా తీర్చిదిద్దారు. మలయప్ప స్వామివారికి రూపొందించిన పూలమాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెన్నైకి చెందిన దాత ఈ మాలలను విరాళంగా అందించారు.

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..
చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

## చెరువు కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..
మాదాపూర్ పోలీసులకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు. నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భాస్కరరెడ్డి పోలీసులను కోరారు. లీగల్ ఒపీనియన్‌కు పంపించారు మాదాపూర్ పోలీసులు. నాగార్జునకు చెందిన ఎ కన్వెన్షన్‌ను ఇటీవలే కూల్చివేసిన విషయం తెలిసిందే. చెరువును కబ్జా చేసి ఎ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా దాన్ని కూల్చివేసింది. తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఎ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. కాగా దాని పై హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చివేశారు. కాగా దీని పై నాగార్జున స్పందిస్తూ.. ఆ భూమి పట్టా భూమి అని.. ఒక్క అంగుళం ట్యాంక్ ఎ÷–లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిదని.. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసినట్లు నాగార్జున తెలిపారు. తాజాగా ఇప్పుడు మరోసారి నాగ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కసిరెడ్డి భాస్కరరెడ్డి. మరి దీని పై నాగార్జున ఎలా స్పందిస్తారో చూడలి. మరోవైపు మంత్రి కొండా సురేఖ సమంత, అక్కినేని ఫ్యామిలీ పై కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. దాంతో కొండా సురేఖ పై నాగ్ లీగల్ యాక్షన్ కు సిద్ధమయ్యారు.

## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

మొదటిపేజీ తరువాయి..
ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేదు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా



పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷–లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్.. రైతు రుణ మాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చి ఆ పార్టీ మోసం చేసిందన్నారు. రైతు బంధు ఎగ్గొట్టి, మూసి పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు?.. మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు?.. అవ్వ, తాతలకు నెలకు రూ.4 వేలు ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు?.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? .. మూసీ సుందరీకరణ పేరుతో రూ.లక్ష 50 వేల కోట్ల లూటిఫికేషన్‌కు తెరతీసిన ఘనుడు ఎవరు? అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. బతుకమ్మ పండుగ వేళ గ్రామాల్లో చెరువు వద్ద లైట్లు పెట్టడానికి, పరిశుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి డబ్బుల్లేని పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ అంటే గిట్టదా..పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురావట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి. రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించు కునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది..? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం..? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను ఇవ్వలేదు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా..?' అని కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967